


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# తెలుగోడి సత్తా.. అమరజీవి

- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితోనే ఆయనకు నిజమైన నివాళి
- శ్రీరాములు త్యాగాన్ని గుర్తుంచుకునేలా స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్
- అమరజీవి త్యాగంతో రాష్ట్రం... రైతుల త్యాగంతో రాజధాని
- వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా... ఆర్యవైశ్యులుగా పరిగణించేలా జీవో
- ఇబ్బందుల్లేకుండా వ్యాపారాలు చేసుకునేలా సహకరిస్తున్నాం
- శ్రీరాములు భారీ కాంస్య విగ్రహావిష్కరణ సభలో సీఎం చంద్రబాబు
- అమరావతిలో తొలి భారీ శిల్పంగా అమరజీవి విగ్రహం
- రికార్డుస్థాయిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ మొదటి దశ పనులు

2



## ఏపీకి గౌరవం

## 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'

- త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు
- ఆయన విగ్రహం తెలుగుజాతి గొప్పతనానికి నిదర్శనం
- నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకుంటున్నా
- ఆ గౌరవం మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములే
- అమరావతిలో విగ్రహం ఏర్పాటుతో యువగళం హామీ నిలబెట్టుకున్నా
- పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణలో మంత్రి లోకేష్

5



అమరావతి శాఖమూరు పార్కులో ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ సభలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ, సవిత, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చందశేఖర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు.



## ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా ఏపీ

- నూతన పోర్టుల్లో త్వరితగతిన ఆపరేషన్లు
- రెండోదశ ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం వేగవంతం
- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు

- వివరాలు 3 లో..



## ఆర్యవైశ్యులకు అన్నివిధాల మద్దతు

- అమరజీవి పొట్టి శ్రీరాములు కుటుంబం, ట్రస్ట్ సభ్యులకు మంత్రి లోకేష్ ఆత్మీయ విందు
- జెట్ స్పీడ్‌తో విగ్రహ ఏర్పాటు పూర్తిచేసిన ట్రస్ట్ సభ్యులకు అభినందనలు
- అమరజీవి త్యాగశిల్పం చాలా బాగుందని కితాబు

- వివరాలు 6 లో..



## అమరజీవి త్యాగమే భాషాప్రయుక్త రాష్ట్రాలకు బీజం

- జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టులన్నింటికీ అమరజీవి పేరు
- విగ్రహావిష్కరణ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

- వివరాలు 13 లో..



## రాజధాని గ్రామాల్లో ఆరునెలల్లో మౌలిక వసతులు


- రైతుల వ్యక్తిగత సమస్యలు పరిష్కరిస్తున్నాం
- మంత్రి నారాయణ

- వివరాలు 11 లో..

## అంతరాయంలేకుండా ప్రజలకు గ్యాస్ సరఫరా

బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తే కఠిన చర్యలు

గ్యాస్ సరఫరాపై ఆర్టీజీఎస్‌నుంచి సీఎం సమీక్ష



3

గృహ వినియోగానికి సంబంధించిన వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు ఇబ్బంది రాకుండా నిరంతర సరఫరా ఉండాలని సూచించారు.



విజయవాడలో ముస్లింలకు ప్రభుత్వమిచ్చిన ఇఫ్తార్ విందుకు హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు

## అమరావతిలో హజ్ హౌస్

ముస్లిం వర్గాలకు సీఎం చంద్రబాబు హామీ

4

## ప్రాజెక్టులు అడ్డుకోవడమే జగన్‌రెడ్డి ముఠా లక్ష్యం

- ఐదేళ్లలో 900కు పైగా పరిశ్రమలను తరిమేశారు
- కోర్టులలో కేసులు వేస్తూ రాష్ట్రానికి ద్రోహం
- చంద్రబాబు విజన్, లోకేష్ కృషితో పెట్టుబడుల వరద
- 'బ్రాండ్ ఆంధ్ర'గా అవతరిస్తున్న ఆంధ్రప్రదేశ్
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



8

## లాభసాటి సేద్యమే లక్ష్యం

- అందుకే.. రైతన్న వద్దకే ప్రభుత్వం..
- పంటల వైవిధ్యీకరణతో ఆదాయం పెంపు
- సాంకేతిక సాగుతో మార్పులకు శ్రీకారం
- అంతర్జాతీయ విఫణిని దృష్టిలో పెట్టుకుని పంటల ఎంపిక
- ఖరీఫ్‌ను మే 15నుంచే ప్రారంభించాలని సీఎం ఆదేశం
- 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు



9

## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు


- వేదిక స్థలాన్ని పరిశీలించిన హోంమంత్రి అనిత
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం



- వివరాలు 8 లో..

చైతన్యరథం

# తెలుగోడి సత్తా.. అమరజీవి



- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితోనే ఆయనకు నిజమైన నివాళి
- శ్రీరాములు త్యాగాన్ని గుర్తుంచుకునేలా స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్
- అమరజీవి త్యాగంతో రాష్ట్రం... రైతుల త్యాగంతో రాజధాని
- వైశ్యులను వేర్వేరుపేర్లతో కాకుండా... ఆర్యవైశ్యులుగా పరిగణించేలా జీవో
- ఇబ్బందుల్లేకుండా వ్యాపారాలు చేసుకునేలా సహకరిస్తున్నాం
- శ్రీరాములు భారీ కాంస్య విగ్రహావిష్కరణ సభలో సీఎం చంద్రబాబు
- అమరావతిలో తొలి భారీ శిల్పంగా అమరజీవి విగ్రహం
- రికార్డుస్థాయిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ మొదటి దశ పనులు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోగలిగినప్పుడే అమరజీవి పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని నిరంతరం గుర్తుపెట్టుకుని రాష్ట్రాభివృద్ధికి పని చేయాలని పిలుపునిచ్చారు. దీనికి అనుగుణంగానే అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం ఏర్పాటైందని.. అమరజీవి త్యాగానికి గుర్తుగా ఆయన విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ పేరు సముచితమని సీఎం అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతిలోని శాఖమూరు పార్కులో పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. పొట్టి శ్రీరాములు 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసింది. అమరావతిలో తొలి భారీ శిల్పంగా పొట్టి శ్రీరాములు విగ్రహం నిలుస్తుంది. శాఖమూరు పార్కులోని 6.80 ఎకరాల్లో అమరజీవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 6 నెలల రికార్డు కాలంలోనే ప్రాజెక్ట్ మొదటి దశ పనులను ట్రస్ట్ పూర్తి చేసింది. ఈ భారీ విగ్రహానికి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్ వినియోగించారు. రెండో దశలో మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు. ఆయన ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు. అందరివాడు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు భారీ విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ అని పేరు పెట్టారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ఉంది.. స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉంది... ఇప్పుడు ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉంది. పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్కును ఆరు నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగువారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంలో స్వాతంత్ర్యం తెచ్చారు... పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారు. ప్రాణాలను లెక్క చేయకుండా తెలుగువారికి రాష్ట్రం కోసం పోరాడారు. పొట్టి శ్రీరాములు త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కేంద్రం నాంది పలికింది. ఐదు దశాబ్దాల్లో అనునిత్యం అనేక విషయాల్లో పొట్టి శ్రీరాములు పోరాడారు. భార్య పిల్లలు చనిపోయిన తర్వాత ఆ బాధను దింగమింగి దేశ కోసం పోరాడారు. దళితుల ఆలయ ప్రవేశం కోసం పోరాడారు.. 29 రోజుల నిరాహార దీక్ష చేశారు. కనీసం నీళ్లు కూడా తాగకుండా 58 రోజుల దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేశారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలి"అని సీఎం చెప్పారు.

## తెలుగు జాతికి నిత్యం సమస్యలే...

"తొలుత మదరాసు ఏలుబడిలో ఉన్న తెలుగు ప్రజలు.. పొట్టి శ్రీరాములు పోరాటంతో ఆంధ్ర రాజధాని కర్నూలుగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ గా ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించింది. ఆ తర్వాత అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడింది. పొట్టి శ్రీరాములు వంటి వారి త్యాగాలను నిరంతరం గుర్తు పెట్టుకోవాలి... రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలి. అమరజీవి త్యాగ ఫలితంగా రాష్ట్రం వచ్చింది.. ఆయన స్ఫూర్తిని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. సమస్యలు వచ్చినా... ఇబ్బందులు వచ్చినా ప్రజలంతా సమిష్టిగా పని చేయాలి. తెలుగు జాతి గతంలోనూ... ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారింది. మూడు రాజధానులన్నారు... అసలు రాజధానే లేని పరిస్థితి తెచ్చారు. ఇప్పుడు ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతోంది. తెలుగు జాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది.. వివిధ సందర్భాల్లో కలిసి ఉంది. అందరికీ న్యాయం చేయగలినప్పుడే పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళి. ఇది జరిగినప్పుడే పొట్టి శ్రీరాముల త్యాగానికి సార్థకత చేకూరుతుంది"అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## రాజధానిని మూడు ముక్కలాట చేశారు...

"తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయి. రాజధానితో గత పాలకులు ఆటలాడారు... బాధేస్తోంది. అమరావతిని శ్మాసనం అన్నారు.. ఎడారి అన్నారు.. ఇక్కడ రాజధాని ఉండకూడదన్నారు. పొట్టి శ్రీరాముల త్యాగాన్ని ముందుగా ఎవ్వరూ గుర్తించని విధంగానే... ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతుల త్యాగం ఓ స్ఫూర్తి.. చరిత్ర. 2019-24 మధ్య కాలంలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర. రాజధాని నిర్మాణానికి డబ్బులు లేనప్పుడు ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రాజధాని ఏర్పాటు ప్రారంభించాం. ప్రజలను భాగస్వాములను చేసి రాజధాని నిర్మాణం మొదలు పెట్టాం. రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయి. 21 నెలల పాటు మంచి ఫలితాలు సాధించేలా పాలన చేస్తున్నాం. సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. పోలవరం ఆంధ్రప్రదేశ్ జీవనాడి... ఇలాంటి ప్రాజెక్టును విధ్వంసం చేశారు. పోలవరం నిర్మాణం వేగంగా సాగుతోంది... పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండడమే కాదు... రాష్ట్రానికి రాజధాని కూడా ఉండాలి. నా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా రాజధానిని తీర్చిదిద్దుతాం. మూడేళ్లల్లో అమరావతి ఎలా అభివృద్ధి చేస్తామో మీరే చూస్తారు. రాజధాని అమరావతిపై కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర బిందువుగా రాజధాని అభివృద్ధి ఉంటుంది"అని ముఖ్యమంత్రి వివరించారు.

## ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం...

"ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వం... ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం. గడచిన ప్రభుత్వంలో ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేసుకునేందుకు భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఎలాంటి భయాందోళనలు లేకుండా వ్యాపారాలు చేసుకునే పరిస్థితి వచ్చింది. సంపాదించిన సొత్తులో కొంత భాగం దాన ధర్మాలకు ఖర్చు చేసే ఏకైక వర్గం ఆర్యవైశ్యులు. పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కూడా ఆర్యవైశ్యులు అదే సంకల్పంతో పూర్తి చేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా చేపడుతున్నాం. వాసవీ మాత పుట్టిన ప్రాంతం పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చాం. ఆర్యవైశ్యుల సెంటిమెంట్ గౌరవించాం. ఇంటింటికీ నీళ్లిచ్చే జల జీవన్ మిషన్ పథకానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అమరజీవి జలధార' అని పేరు పెట్టారు. నీరు తాగే ప్రతి ఒక్కరూ అమరజీవిని స్మరించుకునేలా పవన్ కళ్యాణ్ చొరవ చూపారు. వైశ్యులను వేర్వేరు పేర్లతో కాకుండా... అందర్నీ ఆర్యవైశ్యులు అని పరిగణించేలా జీవో తెస్తాం. అభివృద్ధి-సంక్షేమం సమతూకంతో సుపరిపాలన సాగిస్తాం. హెల్తీ-వెల్తీ-హ్యాపీ సొసైటీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. యుద్ధ ప్రభావంతో రాష్ట్రంలో వివిధ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఇబ్బందులు వస్తున్నాయి. యుద్ధ ప్రభావం దేశం మీద పడకుండా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారు. యుద్ధం ప్రభావం ఉందని కుంగిపోవాల్సిన అవసరం లేదు. కష్టకాలంలో సమిష్టిగా పని చేయాలి... అభివృద్ధి ఆగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని మోదీ పని చేస్తున్నారు...దేశంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్-1 చేసేలా మనం పని చేయాలి"అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, సవిత సహా పలువురు ప్రజా ప్రతినిధులు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. అమరజీవి భారీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కాంస్య విగ్రహానికి నివాళు లర్పించారు. విగ్రహావిష్కరణ సభలో అమరావతి అభివృద్ధి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో చేప్టటబోయే కార్యక్రమాలపై ఏవీ ప్రదర్శించారు. తపాలా శాఖ రూపొందించిన పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్ ను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పపన్ కళ్యాణ్ వేదికపై సన్మానించారు.





చైతన్యరథం

# అంతరాయంలేకుండా ప్రజలకు గ్యాస్ సరఫరా



- గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తే కఠిన చర్యలు
- ఇండక్షన్ స్టవ్స్‌వంటి ప్రత్యామ్నాయాలను అన్వేషించండి
- ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు ఇబ్బంది ఉండకూడదు
- గ్యాస్ నిల్వలు, సరఫరాపై ఆర్టీజీఎస్ నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్య రథం): గృహ వినియోగానికి సంబంధించిన వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు ఇబ్బంది రాకుండా నిరంతర సరఫరా ఉండాలని సూచించారు. సోమవారం ఆర్టీజీఎస్‌నుంచి రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరావంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. సమావేశానికి ఓఎన్జీసీతోపాటు భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సహా గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, సరఫరా వంటి అంశాలపై పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని ఉన్నతాధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్ పీసీఎల్,బీపీసీఎల్, ఐఓసీఎల్ సంస్థలకు చెందిన 1154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందని అధికారుల వెల్లడించారు. ఈ సందర్భంగా ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలి పోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతి వినియోగదారునుంచి ఓటీపీ తీసుకునే విధానాన్ని అవలంభించడం ద్వారా డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని అధికారులు చెప్పారు. హెచ్‌పీసీఎల్ సంస్థ 90 శాతానికి పైగా ఓటీపీలతోనే గ్యాస్ సరఫరా చేస్తోందని...ఆ తర్వాత స్థానాల్లో బీపీసీఎల్, ఐవోసీఎల్ ఉన్నాయని అధికారులు తెలిపారు. ఓటీపీల విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే... స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలద్వారా సమన్వయం చేసుకుంటూ.. ఆర్టీజీఎస్‌నుంచి సాంకేతిక సాయాన్ని ఆయా గ్యాస్ సరఫరా కంపెనీలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. గ్యాస్ డెలివరీ విషయంలో సిలిండర్లు దుర్వినియోగం కాకుండా టెక్నాలజీని ఉపయోగించి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎల్పీజీ గ్యాస్ సిలెండర్ల సరఫరా విషయంలో సాధారణ పరిస్థితుల్లో ఒకటిన్నర రోజుల్లోనే డెలివరి జరిగేదని... కానీ ఇప్పుడు రెండున్నర రోజులు పడుతుందని అధికారులు వెల్లడించారు. గతంతో పోల్చుకుంటే రీఫిల్ బుకింగ్ గడవు పెరిగిందని... ఇలాంటి సమయంలో గతంలో మాదిరిగానే డెలివరీని ఒకటిన్నర రోజుల్లోనే అందించగలిగితే ప్రజల్లో గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన ఉండదని సీఎం చంద్రబాబు సూచించారు. ఎల్పీజీ సరఫరా విషయంలో ప్రజల్లోని ఆందోళనలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### కీలక వ్యవస్థలకు ఇబ్బంది కలగకూడదు

కొన్ని కీలక వ్యవస్థలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అన్న క్యాంటీన్లకు గ్యాస్ సరఫరా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? అని ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాష్ట్రవ్యాప్తంగా 17 సెంట్రల్లీ కిచెన్ల ద్వారా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా జరుగుతోందని... వాటికి ఎలాంటి ఇబ్బందుల్లేవని అధికారులు చెప్పారు. ఈ విషయంలో పూర్తిస్థాయిలో మానిటర్ చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీంతోపాటు ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలవంటి వాటిల్లో రోజువారీ కార్యాకలాపాలకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని.. నిరంతరం ఆయా శాఖలకు చెందిన అధికారులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సీఎం ఆదేశించారు. హాస్టళు వంటి వాటిల్లో కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇక ఎల్పీజీ వినియోగం తగ్గించుకునేలా హోటళ్ల అసోసియేషన్లతో ప్రభుత్వం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే హోటళ్ల అసోసియేషన్లకు చెందిన కొందరు ప్రతినిధులతో మాట్లాడుతున్నామని... వాళ్లు ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామన్నారని మంత్రి అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఇక చిన్న చిన్న వ్యాపారులకు రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బందులు పడకుండా.. వారి జీవనోపాధికి ఆటంకం కలగకుండా ఉండేలా కిరోసిన్ సరఫరా చేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశంలో ప్రస్తావించారు. ఇక ఎల్పీజీ గ్యాస్ సరఫరాకు ప్రత్యామ్నాయ విధానాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. సంక్షోభ సమయంలోనే ప్రత్యామ్నాయాల గురించి ఆలోచన చేసి.. వ్యవస్థలను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. యుద్ధం జరుగుతున్న సందర్భంలోనే కాకుండా.. యుద్ధ విరమణ తర్వాత కూడా కొన్ని రోజులు పాటు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదని.. వాటిని కూడా అంచనా వేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక ఓఎన్జీసీ, గెయిల్, బీజీఎల్ వంటి సంస్థలతో ఇంటింటికి గ్యాస్ పైప్ లైన్ కనెక్షన్లు ఇచ్చే సంస్థలు సమన్వయం చేసుకుని పని చేయాలని సీఎం సూచించారు. ఈ క్రమంలో గ్యాస్ పైప్ లైన్ల విస్తరణకు అవసరమైన చర్యలపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఇండక్షన్ స్టవ్‌లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు. ఏపీ,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు త్వరలోనే మరింత ఎల్పీజీ కేటాయింపులను కేంద్రం చేయనున్నట్టు అధికారులు వెల్లడించారు. వివిధ ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమరజీవి జీవితం భావితరాలకు ఆదర్శం


అమరావతి(చైతన్యరథం): ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగానికి పాల్పడిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తూ.. ఎక్స్‌లో పోస్టు పెట్టారు. “తన ప్రాణత్యాగంతో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికారు పొట్టి శ్రీరాములు. సమాజంలో పేదలు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషిచేశారు. ఆయన దేశభక్తి, త్యాగం, సేవాభావం, ఐక్యత భావితరాలకు ఆదర్శం. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు అందరం కృషిచేద్దాం” అని పోస్టులో మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

### ‘ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండి’

అమరావతి (చైతన్యరథం): పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. “ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి. నూరుశాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయమిది. ప్రణాళికా బద్ధంగా పరీక్షలు రాయండి. విజయం మీదే. ఆల్ ది బెస్ట్” అని మంత్రి లోకేష్ పోస్టులో పేర్కొన్నారు.

## ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా ఏపీ

- నూతన పోర్టుల్లో త్వరితగతిన ఆపరేషన్లు
- రెండోదశ ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం వేగవంతం
- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని వివిధ పోర్టులనుంచి కార్గో హ్యాండ్లింగ్ ఆపరేషన్ల ద్వారా ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా ఏపీని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మితమవుతున్న మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల్లో త్వరితగతిన కార్గో హ్యాండ్లింగ్ ఆపరేషన్లు ప్రారంభం కావాలని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ మూడు పోర్టులనుంచి పొరుగు రాష్ట్రాలైన ఒడిశా,చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకల హింటర్ ల్యాండ్ నుంచి కార్గో రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు 2026 డిసెంబరునాటికి పూర్తవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీ కూడా ఏర్పాటైన అనంతరం కంటైనర్, బల్క్ కార్గో పోర్టుగా రామాయపట్నం మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.రామాయ పట్నంనుంచి కడప స్టీల్‌ప్లాంట్ వరకూ ప్రత్యేక మార్గాన్ని వేసేందుకు కూడా రైల్వేశాఖ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. మూడు పోర్టులకు సమీపంలోనూ పోర్టు టౌన్‌షిప్ ఏర్పాటు చేయడం ద్వారా వాణిజ్య పరమైన లావాదేవీలు పెరుగుతాయని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వీటితోపాటు పోర్టులకు సమీపంలో పారిశ్రామికకారిడార్‌లు కూడా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉందన్నారు. రెండో దశలో బుడిగట్లపాలెం,పూడిమడక,కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్లను కూడా వేగంగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.సమీప భవిష్యత్తులో ప్రతీ 50కిలోమీటర్ల కు పోర్టు, ఫిషింగ్ హార్బర్లు రానున్న నేపథ్యంలో ఈస్ట్ కోస్టు లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ మారుతుందన్నారు. ఏపీలో ఉన్న పోర్టులు కార్గో హ్యాండ్లింగ్‌లో గేమ్ ఛేంజర్‌గా మారాలని సీఎం సూచనలు చేశారు. ప్రస్తుతం యుద్ధం కారణంగా దుబాయ్, గల్ఫ్ దేశాల్లోని ఓడరేవులు ఇబ్బందుల్లో పడ్డాయని.. ఇప్పుడు భారత్‌లోని ఈస్ట్ కోస్ట్‌లో ఉన్న పోర్టులే సురక్షితం అన్న అభిప్రాయం వచ్చిందని ఈ ప్రయోజనాన్ని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, మారి టైమ్ బోర్డు సీఈఓ అభిషేక్ కుమార్ హాజరయ్యారు.

# అమరావతిలో హజ్ హౌస్

- ముస్లిం వర్గాలకు సీఎం చంద్రబాబు హామీ
- వక్ఫ్ ఆస్తులను కూటమి ప్రభుత్వం కాపాడుతోంది
- ఇమామ్, మౌజన్‌ల గౌరవవేతన బకాయిలు విడుదల చేస్తాం
- 21 నెలల్లో ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు
- విజయవాడ ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్యరథం): ఇమామ్,మౌజన్‌లకిచ్చే గౌరవ వేతన బకాయిలు రూ.45కోట్లు వెంటనే విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం





*విజయవాడలో ముస్లింలకు ప్రభుత్వమిచ్చిన ఇఫ్తార్ విందుకు హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు*

చేశారు. అమరావతిలో నూతనంగా హజ్‌హౌస్ నిర్మిస్తామని హామీఇచ్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింలకు 21నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అందించామన్నారు. విజయవాడ లోని ఏ ప్లస్ కన్వెన్షన్‌లో ప్రభుత్వం తరపున ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...

"కడపలో అసంపూర్తిగా ఉన్న హజ్‌హౌస్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తాం. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షచేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్నాం. అన్ని జిల్లాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాం. రంజాన్ పండుగను పురస్కరించుకుని పేదలకు దానంచేస్తే సంతోషంగా ఉంటారని మహ్మద్ ప్రవక్త బోధించారు. పేదలకు సాయం చేయడమే ఖురాన్ ప్రవచించిన సూక్తి. ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధిలోకి తేవటమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ముస్లింలలో 4.38 లక్షలమందికి ఇస్తూ ఏడాదికి రూ.3,511 కోట్లు ఖర్చు చేస్తున్నాం. 4.5లక్షలమంది ముస్లిం విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తున్నాం. 19,215 మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల కింద రూ.264 కోట్లు విడుదల చేశాం. దీపం-2.0పథకం కింద 6.2 లక్షల కుటుంబాలకు రూ.158కోట్లతో సిలిండర్లకు ఖర్చు చేస్తున్నాం. ఇమామ్‌లకు రూ.5వేలు, మౌజన్లకు రూ.10వేల చొప్పున గౌరవ వేతనంగా రూ.180కోట్లు అందించాం. మరో రూ.45కోట్ల బకాయిలు కూడా వెంటనే విడుదలచేయాలని అధికారులను ఆదేశించాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## ముస్లింల మనోభావాలను కూటమి గౌరవిస్తుంది

"అర్హత కలిగిన ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తున్నాం. వివాహ లైసెన్స్ గడువు 3ఏళ్లనుంచి 10ఏళ్లకు పెంచాం. 347మంది ముస్లింలు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్‌నుంచి హజ్‌యాత్రకు వెళ్లేలా ఏర్పాటు చేస్తున్నాం. 33,275మందికి ఆర్థిక చేయూత కింద రూ.193 కోట్లు ఇచ్చాం. యువతకు నైపుణ్యాలు అందించి మెరుగైన ఉపాధి ఉద్యోగాలు దక్కేలా చేస్తున్నాం. గత పాలకులు జీవో 47 ద్వారా వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారు. ఆ జీవోను రద్దు చేసి వక్ఫ్‌బోర్డును పునర్వ్యవస్థీకరించాం. 1500 వక్ఫ్ ఆస్తులను సర్వేచేశాం.వక్ఫ్ ఆస్తులను కాపాడుతున్నాం. నూర్ బాషా ఫెడరేషన్ పేరును దూదేకుల ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషనుగా మార్పు చేసి రూ.100కోట్లు కేటాయించాం.గత బడ్జెట్లో మైనారిటీలకు రూ.5,434 కోట్లు కేటాయిస్తే... ఈసారి రూ.6,090కోట్లు కేటాయించాం. ఉర్దూ అకాడమీకి గత పాలకులు రూ.లక్ష మాత్రమే ఇచ్చింది. కూటమి ప్రభుత్వంలో రూ.7కోట్లు మంజూరు చేశాం.అబ్దుల్ హక్ అవార్డు కింద రూ.లక్ష నుంచి రూ.1.25 లక్షలు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. ఉర్దూ ఘర్, షాదీ ఖానాల నిర్మాణానికి రూ.2.85 కోట్లు కేటాయించాం. ముస్లిం జీవన ప్రమాణాలు పెంచేలా చేస్తున్నాం. అన్ని మతాలను గౌరవిస్తా. అందరివాడిలా ఉంటా. పేదలను ఆదుకునేందుకు పీ-4 తీసుకొచ్చాం. ఎక్కడ పేదవాడుంటే అక్కడ నేనుంటా' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విందులో మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు నజీర్, బోండా ఉమ, గద్దె రామ్మోహన్, పలువురు ప్రజా ప్రతినిధులు, ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు.











# ఏపీకి గౌరవం 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'




- త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు
- ఆయన విగ్రహం తెలుగుజాతి గొప్పతనానికి నిదర్శనం
- నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకుంటున్నా
- ఆ గౌరవం మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములే
- అమరావతిలో విగ్రహం ఏర్పాటుతో యువగళం హామీ నిలబెట్టుకున్నా
- పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణలో మంత్రి లోకేష్




అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ గౌరవం 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'. త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు. ఆయన విగ్రహం ఏర్పాటు తెలుగు జాతి గొప్పతనాన్ని అమరావతినుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ప్రజారాజధాని అమరావతిలో 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' పేరిట ఏర్పాటుచేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవంలో సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని అమరజీవి త్యాగ శిల్పంవద్ద మంత్రి లోకేష్ నివాళి అర్పించారు. అమరావతి ప్రాంతంలోని శాఖమూరులో కూటమి ప్రభుత్వం 6.8ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనాన్ని ఏర్పాటు చేస్తోంది. 6 నెలల రికార్డు సమయంలోనే ప్రాజెక్ట్ మొదట దశ పనులు పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.."జై వాసవీ మాత.ఒక మనిషి త్యాగం.. ఒక జాతి గౌరవం. ఒక దీక్ష.. ఒక రాష్ట్రం. అమరజీవి.. చిరంజీవి. మరణం లేని గొప్ప శక్తి. త్యాగానికి మానవరూపం. ఆంధ్రప్రదేశ్ రూపంలో జీవించే ఉన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి రోజు 58అడుగుల విగ్రహం రూపంలో మనకోసం మళ్లీ జన్మించారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మ గౌరవం ఈ 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'. దూండి రాకేష్ నా దగ్గరకు వచ్చి ఏంపేరు పెట్టాలనేదానిపై సలహా అడిగారు. అప్పుడు నా మనసులో తోచింది ఒక్కటే ఆ విగ్రహం చూస్తే ఆయన త్యాగం గుర్తుకురావాలి. అందుకే 'స్టాచ్యూ ఆప్ శాక్రిఫైస్' అని పెడదామని చెప్పాను. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతినుంచి అంతర్జాతీయస్థాయికి తీసుకువెళ్లింది" అని అన్నారు.

## నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకుంటున్నా


"నేను తెలుగువాడిని, నేను ఆంధ్రప్రదేశ్ పౌరుడినని గర్వంగా చెప్పుకుంటున్నా. ఆ గర్వం మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు. ఆయన ఒక వ్యక్తి కాదు తెలుగు గౌరవం.ఆయన ప్రాణత్యాగం.. మన రాష్ట్రం. ఆ మహనీయుడి జయంతి..మన ఆంధ్రులకు పండుగ. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నా" అన్నారు.

## ఈ విగ్రహం ఆయన త్యాగాన్ని నిత్యం గుర్తుచేస్తుంది

"యువగళం పాదయాత్రలో నేను ఆర్యవైశ్య సోదరులను అనేకసార్లు కలిశాను. వాళ్లకున్న సమస్యల గురించి చర్చించాం. అధికారంలోకి వచ్చిన వెంటనే కొన్ని పరిష్కరించాం, ఇంకొన్ని సమస్యలున్నాయి. అవీ పరిష్కరిస్తాం. అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తామని యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చాను. ఇచ్చిన హామీని తక్కువ సమయంలోనే నిలబెట్టుకోవడం ఆనందంగా ఉంది. 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' 58అడుగులు అమరజీవి ఆమరణ దీక్ష చేసిన 58రోజులకు సంకేతం.ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన త్యాగాన్ని మనకు ప్రతిరోజూ గుర్తు చేస్తుంది. మనం ఒకరోజు ఉపవాసం ఉండాలి అంటే ఇబ్బంది పడతాం. అలాంటిది ఒక రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన 58 రోజులు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఈ చరిత్ర భావితరాలకు అందించడం మన బాధ్యత. 2025 సెప్టెంబర్ 3న విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశాం. 194రోజుల్లోనే విగ్రహ ఏర్పాటు పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం, ట్రస్ట్, అధికారులు, సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు అందరినీ అభినందిస్తున్నాను.మా రౌడీ దూండీని ఎప్పుడూ స్పీడ్ పెంచాలి అంటూ ఉంటాను. విగ్రహ ఏర్పాటుమాత్రం జెట్ స్పీడ్‌లో చేశారు.ఇంత స్పీడ్‌గాచేస్తారని నేను ఊహించలేదు" అని మంత్రి లోకేష్ ఆనందం వ్యక్తం చేశారు.

## అమరజీవి శ్రీరాములు నిత్యపోరాటయోధుడు

"పొట్టి శ్రీరాములు స్వార్థంలేని ఉద్యమం చేశారు. సమాజాభివృద్ధికి ఒక కార్యకర్తలా పనిచేశారు. రాజకీయాలు చేయలేదు. పదవులు ఆశించలేదు. గాంధీ సబర్మతి ఆశ్రమంలో చేరారు. స్వాతంత్ర్యం కోసం పోరాడారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్లారు. నెల్లూరులో దళితులకు ఆలయప్రవేశం కోసం ఉద్యమించారు. అంటరానితనంపై పోరాడారు. ఐదు సార్లు నిరాహార దీక్షలుచేశారు.నాడు ఆంధ్రుల ఇబ్బందులు ప్రత్యక్షంగా చూశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేయకపోవడం మహాపాపమని ప్రక టించారు. కొందరి స్వార్థం కోసం ఆంధ్రుల ఆత్మగౌరవం బలికాకూడదన్నారు. వస్తే ప్రత్యేక రాష్ట్రం..పోతే తనప్రాణం అనుకున్నారు. దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే రోడ్డుమీదే ఆమరణ దీక్ష చేస్తానన్నారు. ఆయన నిత్యపోరాటయోధుడు. ఆయన నా యువగళం పాదయాత్రకు స్ఫూర్తి. అప్పటి ప్రభుత్వం నా నైట్ బస్ పెట్టుకోవడానికి ఎవరైనా భూమి ఇస్తే 22-ఏలో పెడతామని బెదిరించారు. అప్పుడు నేను ఒకటే చెప్పేవాడిని. ఎవరూ స్థలం ఇవ్వకపోతే నేను రోడ్డుమీద పడుకుంటా అని" అని లోకేష్ గుర్తు చేసుకున్నారు.




## ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్ర సాధన

"మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో 1952 అక్టోబర్ 19న ఆమరణ దీక్ష ప్రారంభించారు. దీక్ష మొదటి రోజు 53.9 కేజీల బరువున్న పొట్టి శ్రీరాములు 58వ రోజు 38.1కేజీలకు తగ్గారు. పొట్టి శ్రీరాములు స్థానంలో ఏ ఒక్కరున్నా దీక్ష విరమించే వారు. అమరజీవి తాను అనుకున్నట్టే వస్తే రాష్ట్రం.. పోతే ప్రాణం అనుకుని దీక్ష విరమించలేదు. 58 రోజులపాటు దీక్ష చేసి తన ప్రాణాలను త్యాగం చేశారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారు. ఒక్క ప్రాణ త్యాగం కోట్లమందిని కదిలించింది. ఢిల్లీ దిగివచ్చింది. కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది" అని లోకేష్ పేర్కొన్నారు.

## భారతదేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంపై అమరజీవి ప్రభావం

"ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ.. అమరజీవి పొట్టి శ్రీరాములు గురించి ఒక వ్యాసం రాశారు. దురదృష్టం ఏంటంటే ఆంధ్రప్రదేశ్ బయట పొట్టి శ్రీరాములును మర్చిపోయారని రాస్తూ.. ఆయన ఏం చెప్పారో తెలుసా? భారతదేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంపై అమరజీవి తీవ్ర ప్రభావం చూపారు. ఆయన దీక్ష తరువాత.. భారతదేశ చిత్రపటంపై భాషాప్రయుక్త రాష్ట్రాల రేఖలు ఏర్పడ్డాయన్నారు. పొట్టి శ్రీరాములును భారతదేశ మెర్కాటర్‌గా రామచంద్ర గుహ అభివర్ణించారు. 1569లో ప్రపంచ పటాన్ని తయారు చేసిన జర్మన్-ఫ్లెమిష్ భౌగోళిక శాస్త్రవేత్త ఈ మెర్కాటర్. అంతటి గొప్ప వ్యక్తి మన పొట్టి శ్రీరాములు చరిత్రదేశం మొత్తం గుర్తుపెట్టుకునేలా ఈ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం మన అదృష్టం"అని లోకేష్ భావోద్వేగంతోపేర్కొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి రోశయ్య

"మీతో ఎప్పుడు సమావేశమైనా మొదట గుర్తొచ్చేది రోశయ్య తాత. ఆయన రాజకీయాల్లో స్టేట్స్ మ్యాన్. ఆయన అసెంబ్లీలో మాట్లాడితే అంతా నిశ్శబ్దం. అంత శ్రద్ధగా వినేవారు. ఆయన లేని లోటు కనిపిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత ప్రతి పుట్టిన రోజుకి నేను ఫోన్ చేసి మాట్లాడేవాడిని. రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి మాజీ సీఎం రోశయ్య" అని గుర్తు చేసుకున్నారు.

## యువగళం హామీని నిలబెట్టుకున్నా

ఎన్ని కోరికలు తీర్చినా మన దూండి రాకేష్‌కు ఇంకో చివరి కోరిక ఉంటుంది. ఇప్పుడు పొట్టి శ్రీరాములు పేరు మీద స్మారక నాణెం విడుదల చేయాలని అడిగారు. కేంద్ర ప్రభుత్వంలో మాట్లాడి స్మారక నాణెం విడుదలకు ప్రయత్నం చేస్తున్నాం. ఆయన జయంతి రోజున నేను ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం నా అదృష్టం. భారతదేశమే ఆశ్చర్యపోయేలా విగ్రహావిష్కరణ జరిగింది. యువగళం హామీ నెరవేర్చిన బీసీ సంక్షేమ మంత్రి సవితకు, ట్రస్ట్‌కు, 10 రూపాయల దగ్గర నుంచి కోటి రూపాయలు విరాళమిచ్చిన వారున్నారు. విరాళం ఎంత అనేది కాదు.. మంచిపనిలో భాగస్వామ్యం అవ్వాలనే ఆలోచన గొప్పది. సీఆర్డీయే, అధికారులు, ఆర్యవైశ్య పెద్దలకు అందరికీ అభినందనలు. 12 నెలల్లోనే స్మృతివనం, ఫోటో గ్యాలరీ, మ్యూజియం, మినీ థియేటర్, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ల నిర్మాణం పూర్తిచేయాలి" అని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు ఎస్ సవిత, టీజీ భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య సామాజికవర్గ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ఆర్యవైశ్యులకు అన్నివిధాల మద్దతు

- అమరజీవి పొట్టి శ్రీరాములు కుటుంబం, ట్రస్ట్ సభ్యులకు మంత్రి లోకేష్ ఆత్మీయ విందు
- జెట్ స్పీడ్‌తో విగ్రహ ఏర్పాటు పూర్తిచేసిన ట్రస్ట్ సభ్యులకు అభినందనలు
- అమరజీవి త్యాగశిల్పం చాలా బాగుందని కితాబు



ఉండవల్లి (చైతన్య రథం): రాష్ట్రంలో ఆర్య వైశ్యులకు అన్నివిధాల మద్దతుగా ఉంటామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతిలో 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' పేరిట నిర్మించిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం అనంతరం రాత్రి ఉండవల్లి నివాసంలో పొట్టి శ్రీరాములు కుటుంబీకులు, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులకు మంత్రి లోకేష్ ఆత్మీయ విందు ఇచ్చారు. అమరజీవి త్యాగశిల్పం చాలా బాగుందని ఈ సందర్భంగా మంత్రి కితాబిచ్చారు. అమరావతి శాఖమూరు పార్క్‌లో జెట్ స్పీడ్‌తో 194 రోజుల్లోనే కాంస్య విగ్రహ ఏర్పాటు పూర్తి చేయడంతోపాటు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం విజయవంతంపట్ల పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులను మంత్రి లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. ట్రస్ట్ ఛైర్మన్ డూండి రాకేష్‌ను శాలువా, ప్రత్యేక జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

### ఆర్యవైశ్యులకు అన్నివిధాల మద్దతుగా ఉంటాం

ఆత్మీయ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం విజయవంతంగా జరిగింది. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం చాలా కళగా ఉంది. రికార్డ్ సమయంలో విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన ప్రతిఒక్కరికి అభినందనలు. అందరం కలిసికట్టుగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించారు. కార్యక్రమం విజయవంతం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. యువగళం పాదయాత్ర సమయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్వగ్రామానికి వెళ్లి స్ఫూర్తి పొందాను. పొట్టి శ్రీరాములు చరిత్ర, త్యాగనిరతిని భావితరాలకు తెలియజేయాలి. ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఆయన త్యాగం, పోరాటం వెలకట్టలేనివి. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దుతాం. మన రాష్ట్రాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలి. 12 నెలల్లోనే స్మృతివనం, ఫోటో గ్యాలరీ, మ్యూజియం, మినీ థియేటర్, ఆడిటోరియం, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ నిర్మాణం పూర్తిచేయాలి. రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు అన్నివిధాల మద్దతుగా ఉంటా మని ఈసందర్భంగా మంత్రి భరోసా ఇచ్చారు. ఆత్మీయ విందు సమావేశం ఆద్యంతం ఆహ్లాద భరిత వాతావరణంలో జరిగింది. మంత్రి లోకేష్ ప్రతిఒక్కరినీ పేరుపేరునా పలకరించారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. కార్యక్రమంలో పరిశ్రమల మంత్రి టీజీ భరత్, అమరజీవి పొట్టి శ్రీరాములు మనవరాలు రేవతి తంగుడు, అనురాధ దేవకి, మునిమనవరాళ్లు, మునిమనవళ్లు వసుధ, అమర్, అజయ్, కుందా ప్రతిభ, కుందా ప్రతాప్‌తోపాటు అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.













# కథలుగా ప్రథమ చికిత్స!

- "గోలు అండ్ పప్పా-ఫస్ట్ ఎయిడ్ ఫర్ ఎవ్రీ హోమ్"
- పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- పుస్తక రచయిత డాక్టర్ జావేద్‌కు అభినందన

అమరావతి (చైతన్య రథం): విజయవాడలోని ఏ- కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి దావత్-ఎ-ఇఫ్తార్‌లో "గోలు అండ్ పప్పా-ఫస్ట్ ఎయిడ్ ఫర్ ఎవ్రీ హోమ్" అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. పుస్తకంలో ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) గురించి అందరికీ అర్ధ మయ్యేలా కథల రూపంలో చక్కగా వివరించినందుకు పుస్తక రచయిత డాక్టర్ జావేద్ అష్రఫ్‌ను చంద్రబాబు అభినందించారు. న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇంటా బయట ప్రమాదాలు లేదా ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు నిపుణుడైన డాక్టర్ దగ్గరకు లేదా ఆసుపత్రికి తీసుకెళ్లేదాకా పేషంటును రక్షించడానికి అవసరమైన ప్రథమ చికిత్సను కథల రూపంలో పిల్లలకు వివరించడం బాగుందన్నారు. ఇది ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరి దగ్గరా ఉండవలసిన పుస్తకమన్నారు. పుస్తకం చదివినవారిలో ఆత్మవిశ్వాసం పెరిగి ఇంటివారిని, బయటివారిని రక్షించడానికి ముందుకు వస్తారన్నారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ జావేద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో కుటుంబాలు చిన్నవైపోయాయని, ఏదైనా జరిగితే ఆదుకునే వాళ్లే కరువైనారని, అలాగే సరైన అవగాహన లేనందువల్ల దారిలో ఎవరైనా పడిపోతే ఏమిచేయాలో తెలియక చాలామంది ప్రేక్షకులుగా ఉండిపోతున్నారన్నారు. అందువల్ల ప్రజల్లో ప్రథమ చికిత్సపట్ల అవగాహన పెంపొదించి వారు అవసరమైనపుడు తమ వాళ్లకు, ఇతరులకు సహాయపడేలా చూడాలనే ఉద్దేశ్యంతోనే తాను అందరికీ అర్థమయ్యేలా కథలరూపంలో ప్రథమ చికిత్సపై పుస్తకాన్ని రచించానని చెప్పారు. తన పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రోత్సహించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి ఫరూక్‌లకు డాక్టర్ జావేద్ కృతజ్ఞతలు తెలిపారు.

# రోమన్ క్యాథలిక్ బిషప్స్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ



ఉండవల్లి (చైతన్య రథం): కడప, కర్నూలు, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, ఖమ్మం, ఏలూరు మిషన్ సెంటర్ల నుండి వచ్చిన బిషప్స్, ఛాన్సలర్లతో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సమావేశ మయ్యారు. గత 30ఏళ్లుగా తమ చర్చ్‌ల పరిధిలో ఎదుర్కొంటున్న పలు భూసమస్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌కు పలువురు బిషప్‌లు వివరించారు.తమపరిధిలో నడుస్తున్న విద్యా సంస్థలగురించి వివరించి, స్కూళ్లను ఒకసారి సందర్శించాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్‌కు బిషప్స్ హామీ ఇచ్చారు. తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, త్వరలోనే రోమన్ క్యాథలిక్ చర్చ్‌ల ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థలను సందర్శిస్తానని మంత్రి నారా లోకేష్ బిషప్స్‌కు హామీ ఇచ్చారు.



చైతన్యరథం
















అమరావతి శాఖమూరు పార్కులో ఏర్పాటు చేసిన **58** అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ సభలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ, సవిత, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చందశేఖర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు.












# ప్రాజెక్టులు అడ్డుకోవడమే జగన్‌రెడ్డి ముఠా లక్ష్యం

- ఐదేళ్లలో 900కు పైగా పరిశ్రమలను తరిమేశారు
- కోర్టులలో కేసులు వేస్తూ రాష్ట్రానికి ద్రోహం
- చంద్రబాబు విజన్, లోకేష్ కృషితో పెట్టుబడుల వరద
- 'బ్రాండ్ ఆంధ్ర'గా అవతరిస్తున్న ఆంధ్రప్రదేశ్
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా



విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్, డేటా సెంటర్ పెట్టుబడిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ తిరుపతి ఎంపీ మద్దిలా గురుమూర్తి దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా స్పందించారు. యువతకు లక్షలాది ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టు లను అడ్డుకోవడమే ఆ పార్టీ లక్ష్యంగా మారిందని ధ్వజమెత్తారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలను తరిమేసి పెట్టుబడిదారుల్లో భయాన్ని నింపింది జగన్‌రెడ్డి ప్రభుత్వ మేనని ఘాటుగా విమర్శించారు. జగన్‌రెడ్డి హయాంలో 913 కంపెనీలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయని తెలిపారు. పీసీపీఎల్ కర్నాటకకు, ప్రీమియర్ ఇంజనీరింగ్ తెలంగాణకు తరలిపోవడం పెట్టుబడిదారులు ఎదుర్కొన్న వేధింపులు, కమీషన్ డిమాండ్లు, అనిశ్చిత పరిస్థితులకు నిదర్శనమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో పరిశ్రమలు పారిపోతే.. ఇప్పుడు విజనరీ లీడర్ చంద్రబాబు పాలనలో వస్తున్న పెట్టుబడులపై కుట్రలు పన్నడం జగన్‌రెడ్డి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ల్యాండ్ పాలసీపై కోర్టులో కేసు వేయ గా రాయితీలు లేకుండా పరిశ్రమలు ఎలా వస్తాయని హైకోర్టే ప్రశ్నించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు వైసీపీ ఎంపీ మద్దిలా గురుమూర్తి భూముల కేటాయింపులపై పిల్ వేసి అభివృద్ధిని అడ్డు కోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.

**జగన్ హయాంలో పారిపోయిన పరిశ్రమలు**

2014-19 మధ్య రాష్ట్రానికి వచ్చిన కంపెనీల్లో సగానికి పైగా సంస్థలను జగన్ రెడ్డి ప్రభుత్వం తరిమేసిందని పల్లా అన్నారు. టీసీఎస్, కియా అనుబంధ పరిశ్రమలు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్ఎస్‌బీసీ, లులూ, బీఆర్ శెట్టి గ్రూప్, ఏపీపీ పేపర్ పరిశ్రమ, సింగపూర్ స్టార్టప్స్ వంటి అనేక సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లాయని తెలిపారు. దశాబ్దాలుగా రాష్ట్రానికి ఆదాయ వనరుగా నిలిచిన అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీని కూడా రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడు లను తరిమేసిన ప్రభుత్వంగా వైసీపీ చరిత్రలో నిలిచిందని, దాని ఫలితం గా రాష్ట్రంలో నిరుద్యోగిత 24 శాతం వరకు పెరిగిందని పల్లా పేర్కొన్నారు. సంక్షేమం పేరిట మాటలు చెప్పినా అభివృద్ధి మాత్రం శూన్యంగా మిగిలిందని వ్యాఖ్యానించారు.

**పరిశ్రమలతో యువత భవిష్యత్తుకు వెలుగులు**

వైసీపీ పాలనలో పూర్తిగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వ్యవస్థను కేవలం 20 నెలల్లోనే పునరుద్ధరించి "బిల్డప్ ఆంధ్ర" నుంచి "బ్రాండ్ ఆంధ్ర"గా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వాని దని పల్లా తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, మంత్రి లోకేష్ నిరంతర కృషి, పట్టుదల, గ్లోబల్ అవుట్‌రీచ్ వల్లే నేడు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలకు స్వర్గధామంగా మారిందని చెప్పారు. దేశంలోనే అత్యుత్తమమైన 25 పారిశ్రామిక విధానాలను అమలు చేసి, దేశ విదేశాల్లో స్వయంగా పర్యటిస్తూ పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం ఇదేనన్నారు. కేవలం 20 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, 25 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాష్ట్రానికి వచ్చినట్లు తెలిపారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా విశాఖ నుంచే ప్రపంచానికి బలమైన సంకేతం పంపామని, రూ.13.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడు ల ఒప్పందాలు, 16.13 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించేలా 610 ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,161 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం, 40,862 పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు చెల్లించేందుకు రూ.1,528. 25 కోట్లు కేటాయించడం ద్వారా ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యం స్పష్టమవుతోందన్నారు. పరిశ్రమల మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.400.37 కోట్లు కేటాయించడం పెట్టుబడులకు మరింత అనుకూల వాతావరణాన్ని కల్పిస్తుందని చెప్పారు.

**గూగుల్‌తో విశాఖకు ఏఐ రాజధాని**

ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్‌ను విశాఖకు తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర చారిత్రాత్మకమని అన్నారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏఐ సిటీ ఏర్పడబోతోందని, దేశంలోనే తొలి ఏఐ హబ్‌గా విశాఖ నిలవబోతుందని తెలిపారు. టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వా, రహేజా వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయని చెప్పారు. విశాఖ లో రిలయన్స్ డేటా సెంటర్ రూ.1.25 లక్షల కోట్ల పెట్టుబడితో రానుండగా, ఏఎంజెడ్ గ్రూప్ సుమారు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రకటించిందన్నారు. అనంతపురంలో రెన్యూ విక్రమ్, చింటా వంటి కంపెనీలు పునర్వినియోగ శక్తి రంగంలో పెట్టుబడు లు పెడుతున్నాయని తెలిపారు. అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఏర్పాటు చేయబోతోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రకటించిన పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే 25.3 శాతం వాటాను సొంతం చేసుకో వడం రాష్ట్రంపై ప్రపంచానికి వచ్చిన నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి రూ.28 వేల కోట్లు కేటాయించామని చెప్పారు.

**ప్రతి జిల్లాకు ప్రత్యేక అభివృద్ధి హబ్**

రాష్ట్రాన్ని సమతుల్యంగా అభివృద్ధి చేయడానికి ప్రతి ప్రాంతా నికి ప్రత్యేక పారిశ్రామిక హబ్‌లను రూపొందిస్తున్నామని పల్లా తెలిపారు. ఉమ్మడి విశాఖను ఐటీ, ఏఐ హబ్‌గా, శ్రీకాకుళాన్ని ఫిషరీస్, కోస్టల్ లాజిస్టిక్స్ హబ్‌గా, గోదావరి జిల్లాలను పోర్ట్ బేస్డ్ పెట్రో కెమికల్స్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కృష్ణ జిల్లాను ఫైనాన్స్, లాజిస్టిక్స్ హబ్‌గా, గుంటూరును క్వాంటం, డ్రోన్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఫార్మా కెమికల్స్ హబ్, నెల్లూరులో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ హబ్, చిత్తూరులో మాన్యుఫ్యాక్చరింగ్/ టూరిజం హబ్, అనంతపురంలో పునర్వినియోగ శక్తి హబ్, కడపలో ఐటీ స్టార్టప్ హబ్, కర్నూలులో డిఫెన్స్/ఏరోస్పేస్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుండటాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు పెట్టుబడులపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు చేసినా ఆంధ్రప్ర దేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చే కూటమి ప్రభుత్వ సంకల్పాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

# రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

- వారు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది
- లాభదాయ పంటలపై దృష్టి సారించాలి
- 'రైతన్నా మీకోసం'లో మంత్రి కొల్లు రవీంద్ర



అనకాపల్లి(చైతన్యరథం): రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నా రు. అనకాపల్లి రూరల్ మండలం వెంకుపాలెం గ్రామంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు చేసిన మేలును వివరించడం లక్ష్యంగా గన్నవరంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్రంలో సుమా రు 46.83 లక్షల మందికి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశాం. తొలి విడతలో రూ.7000 చొప్పున రూ.3174 కోట్లు, రెండో విడతలో రూ.3,135 కోట్లు మూడో విడతలో రూ.6000 చొప్పున రూ.2600 కోట్లు చొప్పున సుమారు రూ.9000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. అనకాపల్లి జిల్లాలో రూ.132 కోట్లు జమ చేశాం. ఎపుడూ లేని విధంగా రైతు సంక్షేమం కోసం రూ.53 వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టాం. ప్రస్తుతం పంటల దిగుబడి కోసం రసాయనాల వినియోగం తీవ్రంగా చేస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరం. రసాయన వినియోగం పెంచితే భవిష్యత్ అగమ్యగోచరం అవుతుంది. పంజాబ్‌లో ఏం జరిగిందో ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి. క్యాన్సర్ వ్యాధితో రైతులు ప్రాణాలతో పోరాటం చేస్తున్నారు. ప్రతిరోజు క్యాన్సర్ బాధితులతో ఒక రైలు ఢిల్లీ వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది. అందుకే ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. తద్వారా దిగుబడు లు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. మొన్నటివరకు వ్యవసాయం అంటే గోదావరి జిల్లాలు మాత్రమే గుర్తొచ్చేవి. కానీ నేడు అనంతపురం హార్టికల్చర్ ద్వారా గోదావరి జిల్లాలకు పోటీగా నిలుస్తోంది. స్ప్రింక్లర్స్, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి. 2027 నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. లెఫ్ట్ కెనాల్ ద్వారా అనకాపల్లి జిల్లాకు పుష్కలంగా సాగు నీరు అందించే అవకాశం ఉంది. బిల్ గేట్స్ ఏపీ పర్యటనలో వ్యవసాయ అవసరాలకు సాంకేతిక సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. పంటల ను అమ్ముకోవడం కాకుండా ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు

- వేదిక స్థలాన్ని పరిశీలించిన హోంమంత్రి అనిత
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం



నక్కపల్లి(చైతన్యరథం): నక్కపల్లి మండలంలో ఈ నెల 23న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా జరగనున్న ప్రతిష్టాత్మక స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు వేగవంతం అయ్యాయి. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమం జరగనున్న ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమీక్షిస్తూ హెలిపాడ్ వద్ద జరుగుతున్న పనులను కూడా పరిశీలించారు. ఈ భారీ బహిరంగ సభకు మంత్రులు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, సభా ప్రాంగణం చుట్టూ పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా సభా వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఎటువంటి లోటు పాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయా లని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని హోం మంత్రి అనిత సూచించారు.

**సీఎం పాయకరావుపేట పర్యటనపై సమీక్ష**

ఈ నెల 23న ముఖ్యమంత్రి చంద్రబాబు పాయకరావుపేట నియోజకవర్గం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై సోమవారం నక్కపల్లిలో హోం మంత్రి వంగలపూడి అనిత నివాసంలో కూటమి నేతల సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భద్రతా బందోబస్తు, కార్యక్రమ నిర్వహణపై విస్తృ తంగా చర్చించారు. పర్యటనకు పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో జనసమీకరణ, ఆహారం, రవాణా తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి తొలిసారి పాయకరావుపేటకు వస్తున్న నేపథ్యంలో భారీ స్థాయిలో స్వాగత ఏర్పాట్లు చేయాలని హోం మంత్రి అనిత అధికారులకు సూచించారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో జిల్లాలో వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ప్రణాళికలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ఈ లక్ష్యాలను ప్రజలందరికీ తెలియజేసేలా కార్యక్ర మ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమి నాయకులంతా బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో జోన్-1 కోఆర్డినేటర్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, కార్పొరేషన్ చైర్మన్లు మల్ల సురేంద్ర, పి.జి.వి.ఆర్.కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి సేద్యమే లక్ష్యం

- అందుకే.. రైతన్న వద్దకే ప్రభుత్వం..
- పంటల వైవిధ్యీకరణతో ఆదాయం పెంపు
- సాంకేతిక సాగుతో మార్పులకు శ్రీకారం
- అంతర్జాతీయ విఫణిని దృష్టిలో పెట్టుకుని పంటల ఎంపిక
- ఖరీఫ్‌ను మే 15నుంచే ప్రారంభించాలని సీఎం ఆదేశం
- 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో రైతువద్దకే ప్రభుత్వం వెళ్లి లాభసాటి వ్యవసాయం దిశగా మార్గనిర్దేశం చేయడమే లక్ష్యంగా "రైతన్న.. మీకోసం" కార్యక్రమం చేపట్టినట్టు వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలసి రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. స్థానిక రైతులతో కలసి గ్రామంలో తిరుగుతూ కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "రైతన్నా మీకోసం"లో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వంనుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో వ్యవసాయానికి కొత్త ఊపిరి పోస్తున్నామన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, 62శాతం జనాభా వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడిన రాష్ట్రంలో రైతును "రాజు"గా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈనెల 16నుండి 22 వరకు రైతులకు మద్దతుగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబాన్నీ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా కలుసుకుని క్షేత్రస్థాయిలో లాభసాటి వ్యవసాయం ఎలాచేయాలో అవగాహన కల్పించడంతోపాటు ప్రతి రైతు సేవా కేంద్రాన్ని యూనిట్‌గా తీసుకుని అక్కడ సాగులో ఉన్న పంటలు, రైతుల వివరాలను సేకరిస్తామన్నారు. అంతర్జాతీయ, జాతీయ మార్కెట్ ధరలను దృష్టిలో పెట్టుకుని ఏ ప్రాంతంలో ఏ పంటలు సాగు చేయాలో ముందుగానే సూచనలు అందజేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధికి ఐదు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని రిజర్వాయర్లలో సుమారు 80శాతం నీటి నిల్వలున్నాయని, కాల్వల మరమ్మతులు పూర్తిచేసి సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మార్కెట్‌లో అధిక ధరలు లభించే పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతోపాటు మండవల్లిలో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ధరలు పడిపోయినప్పుడు పొగాకు, మామిడి, కోకో, టమోటా, ఉల్లి రైతులకు 588 కోట్ల రూపాయలు ఖర్చుచేసి సుమారు లక్ష మంది రైతులను ప్రభుత్వం ఆదుకుందని, రైతులపట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. గల్ఫ్‌లో యుద్ధం కారణంగా ఎగుమతి పంటలైన కొబ్బరి, మొక్కజొన్న, అరటివంటి పంటల ధరలు తగ్గాయని, వాటి విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను, మార్కెట్లను అన్వేషించి రైతులను ఆదుకుంటుందన్నారు. వ్యవసాయానికి అవసరమైన పలు ఇన్‌పుట్ పరికరాల దిగుమతిలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాటిని కూడా అధిగమించి రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు.

ఎన్‌డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.20,000 ఆర్థిక సహాయాన్ని మూడు విడతల్లో జమ చేసామని, సీఎం చంద్రబాబు బటన్ నొక్కిన గంటలోనే 99.75 శాతం మంది రైతుల ఖాతాల్లో నగదు జమ అయిందన్నారు. మే 15నుంచే ఖరీఫ్ సీజన్ ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, రిజర్వాయర్లలో నీరు ఉన్న నేపథ్యంలో రెండు నెలల ముందుగానే సాగు మొదలుపెడితే అకాల వర్షాలనుంచి పంటలను కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో.. ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు సూచించారు. ఈనెల 25న సీఎం ఒక సచివాలయాన్ని సందర్శించి "రైతన్న.. మీకోసం" కార్యక్రమాన్ని ముగిస్తారని మంత్రి తెలిపారు. రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ప్రోత్సహిస్తూ నీటి వినియోగాన్ని తగ్గించే చర్యలు చేపడుతున్నామని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. పట్టిసీమ ప్రాజెక్ట్‌పై గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు దాని గొప్పతనాన్ని గుర్తిస్తున్నారన్నారు. మారుతున్న ఆహార అలవాట్లు, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల వైవిధ్యీకరణ (డైవర్సిఫికేషన్)వైపు వెళ్లాలని సూచించారు. ఏలూరు ప్రాంతంలో పామాయిల్ సాగుతో రైతులు ఎకరాకు మంచి లాభాలు పొందుతున్నారని, కోకో, మిరియాలవంటి పంటల సాగు కూడా విస్తరిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణకంటే ఎక్కువ ధర పామాయిల్‌కు రాష్ట్రంలో లభిస్తోందని వివరించారు.

గత ఐదేళ్లలో వ్యవసాయ శాఖను నిర్లక్ష్యం చేశారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో వ్యవసాయ రంగాన్ని తిరిగి బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయంలో సాంకేతికత వినియోగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నూజివీడు ప్రాంతంలో మామిడి పంటకు కవర్లు సబ్సిడీతో అందిస్తున్నామని చెప్పారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు కూడా మార్పు తీసుకురావాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కొనే విధంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రైతులు పనిచేస్తే వ్యవసాయం మరింత లాభసాటిగా మారుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విమర్శలు చేయడం తప్ప వైసీపీకి మరే పని లేదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవలం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, రైతులు, ఎన్డీయే కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డీ..యువత భవిష్యత్తును బలిచేయకండి

- రాజకీయాల కోసం లీగల్ టెర్రరిజం చేస్తారా?
- పెట్టుబడులను అడ్డుకుంటూ గొంతు కోస్తున్నారు
- రాష్ట్ర వినాశనమే జగన్‌రెడ్డి అండ్ కో లక్ష్యం
- గూగుల్‌పై కోర్టులో పిల్ దిగజారుడుకు పరాకాష్ట
- ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్

మంగళగిరి(చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్ర్‌ప్రదేశ్ బ్రాండ్‌ను అధఃపాతాళానికి తొక్కేసిన జగన్‌రెడ్డి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం తెస్తున్న పెట్టుబడులను అడ్డుకుంటూ యువత గొంతు కోస్తున్నారని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయ పాలెం విజయ్‌కుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు. వైసీపీ చేస్తున్నది రాజకీయం కాదు, అది అచ్చమైన 'లీగల్ టెర్రరిజం' అని మండిప డ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచస్థాయి దిగ్గజ సంస్థ, దాదాపు 2 ట్రిలియన్ డాలర్ల విలువైన గూగుల్ సంస్థ రాష్ట్రానికి వస్తుంటే..ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమంటూ హైకోర్టులో పిల్ వేయడం వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట. లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశాన్ని కాలరాసేందుకు వైసీపీ ప్రయత్ని స్తోందని విమర్శించారు. ఐటీ శాఖ మంత్రి లోకేష్ 'క్యాప్ జెమిని' సీఈవో ఐమాన్ ఏజత్‌తో చర్చలు జరిపి 15 నుంచి 20 వేల ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుంటే.. కంపెనీలకు భూములు ఇవ్వొ ద్దు, సహకరించవద్దు అంటూ కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకుంటు న్నారు. గతంలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లులు, జాకీ వంటి కంపెనీ లు వైసీపీ వేధింపులు తట్టుకోలేక రాష్ట్రాన్ని వదిలి వెళ్ళిపోయాయి. తద్వారా సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. ఒకవైపు ఎంపీ ద్వారా కోర్టులో కేసు లు వేయిస్తూనే..మరోవైపు ప్రెస్ మీట్‌లో "మాకు సంబంధం లేదు" అని జగన్ అబద్ధాలు చెబుతున్నారు. అమరావతిపై గతంలో చేసినట్టే..ఇప్పుడు పారిశ్రామికాభివృద్ధిపై కూడా కేసులు వేయడమే వారి పనిగా పెట్టుకున్నారు. మేము అధికారంలో లేకపోతే రాష్ట్రం నాశనమైపోవాలి, యువతకు ఉద్యోగాలు రాకూడదు అనే సంకుచి త స్వభావంతో వైసీపీ వ్యవహరిస్తోంది. హైదరాబాద్, బెంగళూరు లతో పోటీ పడేలా కూటమి ప్రభుత్వం కొత్త పాలసీలు తెస్తుంటే, వైసీపీ నాయకులు కోర్టుల చుట్టూ తిరుగుతూ రాష్ట్ర అభివృద్ధికి సంకెళ్లు వేస్తున్నారని ధ్వజమెత్తారు.

### "రాష్ట్ర అభివృద్ధికి గోతులు..జగన్‌రెడ్డికి మరో పనిలేదా?

వైసీపీ ఎంపీ మద్దెల గురుమూర్తి ద్వారా గూగుల్ డేటా సెంటర్‌పై పిటిషన్ వేయించడం వెనుక జగన్‌రెడ్డి కుట్ర ఉందని మండిపడ్డారు. విశాఖలో గూగుల్ కంపెనీ వస్తుంటే, తిరుపతి ఎంపీకి అక్కడ ఏం పని? పిటిషన్ వేయడానికి ఆయనకు సంబం ధం ఏంటి? జగన్ వెనక ఉండి నడిపిస్తున్న గుండాయిజం కాదా? అభివృద్ధిలో మాతో పోటీ పడలేక కోర్టుల ద్వారా అభివృద్ధిని అడ్డు కుంటున్నారు. కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు వెళుతోంది. గూగుల్ లాంటి దిగ్గజ సంస్థ వస్తే వేల మందికి ఉపాధి లభిస్తుంది. కానీ, ఇక్కడ కేసులు వేసి గూగుల్ సంస్థను భయపెట్టి పంపిం చేయాలని చూస్తున్నారు. ఇది నేరుగా ఆంధ్ర యువత గొంతు కోయడమే. గతంలో మీ వేధింపులు తట్టుకోలేక కంపెనీలు పారిపోయాయి. కానీ ఇప్పుడు చంద్రబాబు, లోకేష్ ప్రతి కంపెనీని ఒప్పించి రాష్ట్రానికి తెస్తున్నారు. లోకేష్ క్యాప్‌జెమినీ సీఈవోతో చర్చలు జరుపుతుంటే వెనక నుంచి గోతు లు తీస్తున్నారు. టీసీఎస్,



ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ వంటి అనేక కంపెనీలు క్యూలో ఉన్నాయి. గూగుల్‌ను అడ్డుకుంటే మిగిలిన కంపెనీలు కూడా భయపడతాయనేది వైసీపీ కుట్ర. మీ నీచ రాజకీ యం కోసం రాష్ట్ర భవిష్యత్తును బలి చేయకండని హితవుపలికారు.

### యువతకు ఉద్యోగాలు..గొప్ప సంకల్పం

పెద్ద కంపెనీలు రావడం వల్ల రాష్ట్రానికి జీఎస్టీ..ఇతర పన్నుల రూపంలో భారీగా ఆదాయం వస్తుంది. హైదరాబాద్, బెంగళూరు, నోయిడా, గురుగ్రామ్ వంటి నగరాలు ఇదే విధానంతో నేడు ప్రపంచ స్థాయికి చేరుకున్నాయి. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ లాంటి వారు తెచ్చే అప్పడాలు, పచ్చళ్ల కంపె నీలకు గజం భూమి ఇచ్చినా దండగే. మేము తెచ్చేది గూగుల్, మెటా, ఫేస్‌బుక్, సిఫీ వంటి గ్లోబల్ జెయింట్స్‌ని. వీటిని చూసి ఓర్వలేక వైసీపీ అడ్డంకులు సృష్టిస్తోంది. 2014-19 మధ్య చంద్రబాబు ఎంతో కష్టపడి వైజాగ్‌లో 'మిలీనియం టవర్స్' నిర్మిం చారు. అందులో 'కాగ్నిజెంట్' వంటి దిగ్గజ కంపెనీ ఉండేది. కానీ వైసీపీ రాగానే ఆ కంపెనీని తరిమేసి వైజాగ్ బ్రాండ్‌ను దెబ్బతీశా రు. ఇప్పుడు మేము ఆ వైభవాన్ని మళ్లీ తెస్తుంటే కేసులు వేసి కుట్రలు చేస్తున్నారు. 99 పైసలు అనేది భూమి ధర కాదు.. అది యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వం చేస్తున్న గొప్ప సంకల్పం. అభివృద్ధి నిరోధక శక్తులు ఎన్ని కుట్రలు చేసినా ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ హబ్‌గా మార్చే వరకు కూటమి ప్రభుత్వం విశ్రమించదని స్పష్టం చేశారు.

విశాఖలో వస్తున్న ఐటీ కంపెనీలపై బొత్స సత్యనారాయణ చేస్తున్న ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డా రు. కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ వైజాగ్ వస్తామని లేఖ ఇస్తే.. పక్క రాష్ట్రాల్లో పనిచేస్తున్న మన ఆంధ్ర బిడ్డలంతా తమ సొంత ఊరికి వచ్చేస్తామని ఆనందపడుతున్నారు. మొదట 1000 అనుకు న్న ఉద్యోగాలను 25 వేలకు పెంచారు. ఇందులో ఉద్యోగాలు చేసేది ఉత్తరాది వారు కాదు.. మన బిడ్డలే. గూగుల్‌కి భూమి కేటాయించిన సంస్థను సెల్ కంపెనీ అని విమర్శిస్తున్నారు. మీకు ఇందాపూర్‌కి, హెరిటేజ్‌కి తేడా తెలియనట్టే.. గూగుల్ సిస్టర్ కంపెనీల గురించి కూడా తెలీదు. ప్రపంచమంతా గూగుల్‌ని కొనియాడుతుంటే మీరు కోర్టులో పిల్ వేయడం సిగ్గుచేటు. ఇప్ప టికే చీఫ్ జస్టిస్‌తో తిట్లు తిన్నా బుద్ధి రాలేదా? విశాఖలో రాబోయే ఐదేళ్లలో లక్షన్నర ఉద్యోగాలే మా లక్ష్యం. గూగుల్ హబ్ ద్వారా 1,00,000 ఉద్యోగాలు, కాగ్నిజెంట్ ద్వారా 25,000 ఉద్యోగాలు, క్యాప్ జెమిని ద్వారా 20,000 ఉద్యోగాలు, టీసీఎస్, ఇన్ఫోసిస్ ద్వారా 80,000 ఉద్యోగాలు ఇంత పెద్దఎత్తున ఉపాధి కల్పిస్తుంటే వాటిని అడ్డుకోవడం అంటే యువత పొట్ట కొట్టడమే. గూగుల్ కావాలా? లేక వైసీపీ గుండాయిజం కావాలా? వైసీపీ ట్రాప్‌లో పడరాదని ప్రజలను హెచ్చరించారు. అభివృద్ధిని అడ్డుకుంటున్న వారిని నిలదీయాలని కోరారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కేసులు వేసినా వైజాగ్‌లో లక్షన్నర ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మా కూటమి ప్రభుత్వానిదే. బ్రాండ్ ఏపీ మళ్లీ పుంజుకుంది, దీనిని ఆపడం జగన్‌రెడ్డి అండ్ కో వల్ల కాదని హితవుపలికారు.

# త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు

**- తెలుగు జాతికి స్ఫూర్తిదాయకం**

**- హోంమంత్రి వంగలపూడి అనిత**



నక్కపల్లి(చైతన్యరథం): నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంత రం మంత్రి అనిత మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు మహానుభావుడు, త్యాగశీలి అని కొనియాడారు. ఆయన చేసిన త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని పేర్కొన్నారు. తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే లక్ష్యంతో 58 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్ష చేపట్టి చివరకు తుది శ్వాస విడిచారని గుర్తు చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని తెలిపారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని మంత్రి అన్నారు. ఆయన త్యాగానికి ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిలో 58 అడుగుల అమరజీవి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. ప్రతిఒక్కరూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుంచుకోవాలని, ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 23వ తేదీన నక్కపల్లి మండలంలో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరగనుందని తెలిపారు. దీంతో పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

# ఆత్మకూరులో అమరజీవి జయంతి వేడుకలు

- **పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి**
- **పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



ఆత్మకూరు(చైతన్యరథం): పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మంత్రి ఆనం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరజీవికి నివాళులర్పించారు. మంత్రి ఆనం వెంట ర్యాలీలో కదంతొక్కిన ఆత్మకూరు పట్టణ యువత, ఆర్యవైశ్య ప్రముఖులు, స్థానిక నేతలు అమరావతి నుంచి అమరజీవి విగ్రహావిష్కరణ కార్యక్రమం, సీఎం చంద్రబాబు సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని ఆత్మకూరు నుంచి వీక్షించారు. స్థానిక నేతలు, కార్యకర్తలు ఆత్మకూరు పట్టణానికి చెందిన వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 12 మంది ఆర్యవైశ్య ప్రముఖుల ను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే లక్ష్యంతో 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మహనీయుడని ప్రశంసించారు.

**ఆత్మకూరులో ఆకస్మిక పరిశీలన**

ఆత్మకూరు పట్టణ అభివృద్ధికి మంత్రి ఆనం రామనారా యణరెడ్డి సోమవారం పలు ప్రాంతాలను పరిశీలించారు. పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో క్రీడా ప్రాంగణం, నగరవనం, బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న క్రీడా ప్రాంగణం విస్తరణ కోసం మరో 10 ఎకరాల అదనపు స్థల సేకరణకు సంబంధించి మంత్రి స్థలాన్ని పరిశీలించి సూచనలు చేశారు. అలాగే నగరవనం అభివృద్ధి కోసం నేషనల్ హైవే నుంచి అప్రోచ్ రహదారి ఏర్పాటు చేయడానికి అనువైన ప్రాంతాలను పరిశీలించారు. బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల శాశ్వత భవనాల నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించేందుకు అధికారులతో కలిసి పరిశీలించి, త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# త్యాగానికి నిలువెత్తు రూపం పొట్టి శ్రీరాములు

**మంత్రి గుమ్మడి సంధ్యారాణి - జయంతి సందర్భంగా నివాళి**



విజయనగరం(చైతన్యరథం): అమరజీవి, త్యాగశీలి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నివాళు లర్పించారు. తెలుగు ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష చాలా ప్రసిద్ధి చెందింది. ఆయన త్యాగాన్ని గౌరవిస్తూ ప్రతి సంవత్సరం ఈ రోజున జయంతిని నిర్వహిస్తారు. అమరావతిలో అమరజీవి 58 రోజుల నిరాహార దీక్షకు చిహ్నంగా 58 అడుగుల అమరజీవి విగ్రహాన్ని చంద్రబాబు చేతులమీదుగా ఆవిష్కరిం చారన్నారు. పొట్టిశ్రీరాములు త్యాగఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఆయన స్ఫూర్తి, త్యాగాన్ని భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశం తో అమరావతిలో విగ్రహం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

సాలూరు మండలం మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 8,985.41 కోట్లు అందించడం జరిగిందని మంత్రి తేలిపారు. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారం కోసం అధికారులకు సూచనలు చేశారు. వ్యవసాయానికి సంబంధించిన పథకాలు, ప్రభుత్వ సహా యాల గురించి రైతులకు వివరించారు.

**బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం**

మక్కువ మండలం శిబిలిపేదవలస గ్రామంలో కరెంటు షాక్‌తో మృతిచెందిన 4ఏళ్ల చిన్నారి కలకోటి అఖిరానందన్ ఘటనపై స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రూ.5 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయిం చారు. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారం మంజూరైంది. బాధిత కుటుంబసభ్యులు సీఎం చంద్రబాబు, మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

# నల్లగుట్టపల్లిలో రైతన్నా మీ కోసం

**పాల్గొన్న మంత్రి మండిపల్లి**



అన్నమయ్య జిల్లా(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రామాపు రం మండలం నల్లగుట్టపల్లి బీసీ కాలనీలో నిర్వహించిన "రైతన్నా! మీకోసం" కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షే మం, వ్యవసాయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పిం చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్ర మంలో భాగంగా మంత్రి గ్రామంలో ఇంటింటికి తిరిగి రైతులను కలిసి అన్నదాత సుఖీభవ పథకం కింద అందుతున్న నిధుల గురించి ఆరా తీశారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు పూర్తిగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రకృతి పరిస్థితులు ఎలా ఉన్నా వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు. రైతుల ఆదాయం పెంచేందుకు, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వార కానాథరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయచోటిలో పొట్టి శ్రీరాములు జయంతి

**నివాళులర్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



రాయచోటి(చైతన్యరథం): భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహు డు, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఘన నివాళులర్పించా రు. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాల ఎదురుగా ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపో యిందన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలు, త్యాగ స్ఫూర్తి తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళుల ర్పించారు.

## ప్రైవేటుకు ధీటుగా వసతిగృహాలు

**మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



కొండపి (చైతన్యరథం): ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. సింగరాయకొండ ఎస్సీ బాలుర వసతిగృహంలో జరుగుతున్న మరమ్మతులను సోమవారం మంత్రి స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతలో రాజీ పడొద్దన్నారు. మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాల ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ వసతిగృహాల్లో కూడా అన్ని సౌకర్యాలు కల్పించి ప్రైవేటు సంస్థలకు దీటుగా విద్యార్థులు రాణించే వాతావరణం కల్పించామన్నారు. చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాలను ఆధునికీకరించామని పేర్కొన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థులు

**మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అభినందన**

బనగానపల్లె(చైతన్యరథం): ఎన్ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్)కు బనగానపల్లె విద్యార్థులు ఎంపిక కావ డంపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన బనగానపల్లె నియోజకవర్గం చెందిన నలుగురు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు పి.నాగరాజుతో కలిసి విద్యార్థులు మంత్రిని కలిశారు. ముక్కామల్ల జడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువు తున్న మానస, శ్వేత, అజిత్ కుమార్, మధురిమ స్కాలర్‌షిప్‌లకు ఎంపికయ్యారు. వారికి మెమెంటోలు, షీల్డ్‌లు అందజేశారు.



# రాష్ట్రంలో గృహావసరాలకు ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

- బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం, కఠిన చర్యలు
- ప్రజలు పుకార్లను నమ్మి ఆందోళన చెందొద్దు
- సగటు అవసరాన్ని మించి డెలివరీ చేస్తున్నాం
- రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో కాల్ సెంటర్‌ల ఏర్పాటు
- ఆన్‌లైన్‌లోనే గ్యాస్ బుకింగ్ చేయాలని విజ్ఞప్తి
- ఓటీపీ చెప్పిన తరువాతే గ్యాస్ డెలివరీకి చర్యలు
- డెలివరీ మెకానిజంలో ఇబ్బందులను పరిష్కరిస్తున్నాం
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల వెల్లడి

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన పరిస్థితులు లేవని, పుకార్లను నమ్మి గ్యాస్ బుకింగ్‌ల కోసం ఏజెన్సీలవద్ద క్యూలు కట్టొద్దని, రోజువారీ సగటుకంటే ఎక్కువ గ్యాస్ సిలిండర్లను గృహ వినియోగదారులకు అందిస్తున్నట్టు పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై సీఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్ష వివరాలను మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలోని వెల్లడించారు. "క్షేత్రస్థాయిలో వినియోగదారులకు గ్యాస్ డెలివరీ ఇబ్బందిలేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వాస్తవంగా ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మి ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు ఆతృత పడటంతో సర్వర్లు సైతం మొరాయిస్తున్నాయి. కేంద్ర నిబంధనల ప్రకారం గ్రామీణప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల తర్వాత మరో గ్యాస్ సిలిండర్ బుకింగ్‌కు అనుమతి ఉంటుంది. ఈ విషయం ప్రజలు గమనించాలి" అని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు.

సాధారణ రోజుల్లో రోజుకు రాష్ట్రంలో 2.81 లక్షల గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌లు జరుగుతాయని, ఈ ఐదు రోజుల్లో గ్యాస్ కంపెనీలు యావరేజ్‌గా 2.92 లక్షల గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నామన్నారు. ఒక్కో రోజు మూడులక్షల సిలిండర్ల డెలివరీ సైతం చేశామని మంత్రి మనోహర్ వివరించారు. కానీ, ప్రజలు పుకార్లు నమ్మి ఒక్కసారిగా బుకింగ్‌లు చేయడంతో సర్వర్లు సైతం జామయ్యే పరిస్థితి నెలకొంటుందని, ప్రజలు నిబంధనలు తెలుసుకుని బుకింగ్‌లు చేసుకోవాలని సూచించారు. గ్యాస్




దొరకదన్న పుకార్లను నమ్మి ఎక్కువ మంది గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూలు కడుతున్నారని.. దీంతో సమస్య తీవ్రంగా ఉందన్న అపోహ ప్రజల్లో పెరుగుతుందన్నారు. కానీ వాస్తవంగా యాప్, ఫోన్‌కాల్, వాట్సప్, మిస్డ్‌కాల్‌లతోపాటు ఫోన్ పే తదితర యాప్‌ల ద్వారా కూడా గ్యాస్ బుకింగ్ చేసుకోవచ్చన్నారు. అందుకనే సమాచార లోపం లేకుండా టెంప్లెట్స్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర నిబంధనల ప్రకారం గ్యాస్ బుకింగ్ చేయగానే ఓటీపీ వస్తుందని, నూటికి నూరుశాతం ఓటీపీ ఉంటేనే గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. దీంతో బ్లాక్ మార్కెట్‌ను, అధిక ధరలు వసూళ్లకు పాల్పడకుండా అరికట్టవచ్చన్నారు. అంతేకాకుండ గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్‌గా ఉపయోగించకుండా సమర్థవంతంగా అడ్డుకోవచ్చన్నారు.

రాష్ట్రంలో ఈ కేవైసీని వినియోగదారులు 95శాతం వరకు చేసుకున్నారని, కొంతమంది ఫోన్ నెంబర్లు మారిపోవడం తదితర కారణాలతో చేయలేకపోయారని, దీంతో వారికి గ్యాస్ బుకింగ్‌లు అవ్వడం లేదని మంత్రి మనోహర్ వివరించారు. యుద్ధం కారణంగా షిప్‌మెంట్‌లు ఆలస్యమవుతున్న తరుణంలో కేంద్ర నిబంధనలు అందరూ అవగాహన చేసుకుని సంయమనం పాటించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరాపై కమిషనర్, జేసీలతో టెలీకాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం కూడా జరిగిందన్నారు. పాఠశాలలు, హాస్పటల్స్, దేవాలయాలు, సంక్షేమ వసతి గృహాలకు ఎక్కడా కూడా గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. అలాగే బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని, గృహావసరాలకు వినియోగించాల్సిన సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తే వారిపై 6ఏ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇప్పటివరకు అనగా ఈ ఐదు రోజుల్లోనే 616 కేసులు నమోదు చేయడంతోపాటు 2500 గ్యాస్ సిలిండర్లు సీజ్ చేశామన్నారు. క్షేత్రస్థాయిలో విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ శాఖలను అప్రమత్తం చేసి జేసీల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో కాల్‌సెంటర్ ఏర్పాటు చేసి సమాచార లోపం లేకుండా చూస్తున్నామన్నారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, డైరక్టర్ నుపూర్ పాల్గొన్నారు.

## త్యాగానికి గుర్తుగా అమరజీవి విగ్రహం

- చరిత్ర ఉన్నంతవరకు ఆయన సజీవం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): అమరజీవి 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహం ఏర్పాటు అభినందనీయమని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి మంత్రి ఎస్.సవిత కొనియాడారు. రాజధాని అమరావతి తుళ్లూరులో సోమవారం నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ సభలో ఆమె మాట్లాడారు. పొట్టి శ్రీరాముల ఆత్మార్పణ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించింది. నేటి తెలుగు ప్రజల ఉనికి పొట్టి శ్రీరాముల పోరాటంతోనే సాధ్యమైందన్నారు. పొట్టి శ్రీరాముల త్యాగం భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతోనే భారీ విగ్రహం ఏర్పాటు చేశాం. విగ్రహం ఏర్పాటు చేసిన అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. పొట్టి శ్రీరాముల భారీ విగ్రహం భావితరాలకు ఎంతో స్ఫూర్తిని ఇస్తుందన్నారు. అమరజీవి తరువాత తెలుగువారి సత్తాను ఢిల్లీ చాటిన ఘనత అన్న ఎన్టీఆర్‌ది..పొట్టి శ్రీరాముల ఆశయ సాధన, ఎన్టీఆర్ స్ఫూర్తితో ఆంధ్రుల రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు నిర్మిస్తున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఆయ న రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. దేశంలోనే ఏపీని నెంబర్‌వన్‌గా నిలబెట్టడానికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు.

## రాజధాని గ్రామాల్లో ఆరునెలల్లో మౌలిక వసతులు

- రైతుల వ్యక్తిగత సమస్యలు పరిష్కరిస్తున్నాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ

అమరావతి (చైతన్యరథం): రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై గ్రామసభల్లో పురపాలక మంత్రి పొంగూరు నారాయణ పాల్గొంటున్నారు. శాఖమూరు, లింగాయపాలెం, మందడం, తాళ్లాయపాలెంలో రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రవణ్‌కుమార్ ఆయన వెంట ఉన్నారు. సోమవారంతో గ్రామసభలు ముగిశాయి. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి మౌలికవసతులపై రైతుల అభిప్రాయాలు తీసుకున్నారు. గ్రామస్తుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజధాని పనులతో సమానంగా గ్రామాల్లో మౌలికవసతులు కల్పిస్తాం. 6 నెలల్లోగా గ్రామాల్లో మౌలిక వసతుల పనులు పూర్తవుతాయి. రైతుల వ్యక్తిగత సమస్యలు పరిష్కరిస్తున్నాం. జరీబు-నాన్ జరీబు, రోడ్డు పోటు ప్లాట్ల సమస్యలపై కమిటీ నివేదికల ఆధారంగా ముందుకెళ్తున్నాం. రాజధాని గ్రామాల్లో మట్టిని ఇక్కడి గ్రామాల రైతులు సొంత ఖర్చుతో తీసుకెళ్లవచ్చని తెలిపారు.




## టీడీపీ కేంద్ర కార్యాలయంలో పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు

మంగళగిరి(చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఆయ న విగ్రహానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, ఏపీఈడబ్ల్యూ ఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్, నేతలు బొద్దులూరి వెంకటేశ్వరరావు, చెన్నుపాటి గాంధీ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొని అమరజీవికి ఘనంగా



నివాళులర్పించారు.

### త్యాగాల విలువ వారికి తెలియదు

భవిష్యత్తు తరాలకు పొట్టిశ్రీరాములు స్ఫూర్తిగా నిలవాలనే లక్ష్యంతో అమరావతిలో ఏర్పాటు చేసిన 58 అడుగుల విగ్రహం పై వైసీపీ విమర్శలు దుర్మార్గమని మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఆర్థ్యవైశులు తీవ్రంగా నష్టపోయారు. దోపిడీ, లూటీకి వైసీపీ నేతలు అలవాటు పడ్డారు కాబట్టే పొట్టిశ్రీరాములు త్యాగం వారికి తెలియట్లేదు. ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ పొట్టిశ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ప్రారంభించుకోవటం అందరికీ స్ఫూర్తిదాయకం.

ఐదేళ్లలో 14 లక్షల కోట్లు అడ్డగోలుగా అప్పు చేసిన జగన్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తుడిచిపెట్టేశాడు. గత ప్రభుత్వ తప్పిదాలు ఒక్కోటి సరిచేసు కుంటూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని తెలిపారు.

# చంద్రబాబుతోనే మైనారిటీల సంక్షేమం

- రూ.6000 కోట్లుపైగా కేటాయించింది ఏపీనే
- గత ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమం సున్నా
- కడప హజ్‌హౌస్‌నూ పూర్తిచేయని గత ప్రభుత్వం
- ఇఫ్తార్ విందులో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి (చైతన్య రథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి నేటివరకు సీఎంగా చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యలతో కూడిన పథకాలు అమలవుతున్నాయని మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం విజయవాడ ఏ-కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన ముస్లిం మైనారిటీలను ఉద్దేశించి ఫరూక్ మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం, ప్రజల అభ్యున్నతికి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయమన్నారు. రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటుకు రూ.1.5 కోట్లు నిధులు విడుదల చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు.

**మైనారిటీ కుటుంబాలకు అండగా "తల్లికి వందనం"**

రాష్ట్రంలో అమలవుతున్న తల్లికి వందనం పథకం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలు, శ్రామిక కుటుంబాల్లోని పిల్లల చదువుకు విశేషంగా లబ్ధి చేకూరుతోందని మంత్రి ఫరూక్ వెల్లడించారు. ఏ ప్రభుత్వంలో మైనారిటీలకు మేలు జరిగిందన్న విషయాన్ని గుర్తించి గుండెల్లో పెట్టుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఏపీలో మైనారిటీల సంక్షేమానికి రూ.6000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిన ఘనత దేశంలోని ఏ రాష్ట్రానికీ లేదన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ.3000 కోట్లు మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నారని అంటూ.. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నాంది పలికిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు.

**గత ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమం సున్నా**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి పైసా ఖర్చు చేయలేదని, అభివృద్ధి సున్నా అని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వంలో 342 షాదిఖానాలు నిర్మించడం జరిగిందన్నారు. అయితే కేవలం రెండు షాదీఖానాలను మాత్రమే గత ప్రభుత్వం నిర్మించిందని పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వం విజయవాడలో హౌస్‌కు నిధులు కేటాయించిందన్నారు. కడపలో హజ్‌హౌస్‌కు నిధులు కేటాయించి దాదాపుగా నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సొంత ఊరు పులివెందులలో కూడా షాది ఖానా నిర్మించలేదని, కడపలో హజ్‌హౌస్, గుంటూరులో క్రిస్టియన్ భవన్‌ల నిర్మాణాలను కూడా పట్టించుకోకుండా, పెండింగ్ పనులను పూర్తి చేయలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, ఉపాధి కోసం ఆటోనగర్‌లను ఏర్పాటుచేసి, భూములు కేటాయించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. నంద్యాల, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఆటోనగర్‌లు చంద్రబాబు హయాంలోనే ఏర్పాటైన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి, స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణకు ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసి మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మైనారిటీలంతా గుండెమీద చేయివేసుకొని ఏ ప్రభుత్వమైతే సంక్షేమానికి కృషిచేసిందో, ఆ ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. రంజాన్‌కు ఒకరోజు ముందు హిందువుల పర్వదినం ఉగాది, మరుసటి రోజు రంజాన్ పర్వదినాల సందర్భంగా మత సామరస్యానికి ప్రతీకగా హిందువులు, ముస్లింలందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో నివాళి



అనకాపల్లి(చైతన్యరథం): తెలుగు వారి అస్తిత్వాన్ని కాపాడేందు కు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సంద ర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు త్యాగాన్ని సదా స్మరించుకోవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జయంతి వేడుకలు నిర్వహిస్తోంది. ఇప్పుడు అమరావతిలో స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్ పేరుతో 6.8 ఎకరాల్లో 58 అడుగుల అమరజీవి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించి.. గాంధీ స్ఫూర్తితో స్వతంత్ర పోరాటంలో భాగస్వామి అయ్యారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకోసం పోరాటం చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం ఏకంగా నిరాహార దీక్ష చేశారు. రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన త్యాగమూర్తి గురించి ప్రతిఒక్కరికీ తెలియజేయాలి. అలాంటి వ్యక్తి జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. ప్రజా రాజధాని అమరావతిలో తొలి విగ్రహం పొట్టి శ్రీరాములుది ఏర్పాటు చేసుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.

# వైసీపీ పాలనలో భూకబ్జాలు

- తప్పుడు రికార్డులతో ఆక్రమణ
- ఆన్‌లైన్ నుంచి భూమి తొలగింపు
- గ్రీవెన్స్‌లో బాధితుల ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి నిమ్మల,
- పంచుమర్తి అనురాధ, పేరేపి ఈశ్వర్





మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ పాలనలో భూకబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. బాధితులు టీడీపీ కేంద్ర కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్‌కు తరలివచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. సోమవారం ప్రజావినతుల్లో మంత్రి నిమ్మల రామానాయుడు, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ అర్జీలు స్వీకరించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం లక్కవరం గ్రామానికి చెందిన సత్యనారాయణ రాజు తన సమస్యను వివరిస్తూ లక్కవరం, గూడపల్లి, గుబ్బల పాలెం గ్రామాల్లో తనకు ఉన్న సాగు భూమిని గత ప్రభుత్వ హయాంలో స్థానిక వైసీపీ నాయకుల ఒత్తిడితో రెవెన్యూ అధికారులు అడంగల్ రికార్డుల్లో తప్పుడు వివరాలు నమోదు చేశారని తెలిపారు. సర్వే నంబర్లను సబ్-డివిజన్ చేసి రూల్స్‌కు విరుద్ధంగా వేరొకరి పేరిట అక్రమ రిజి స్ట్రేషన్లు చేయించారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో అప్పటి మల్కిపురం తహసీల్దారు మోహన్‌బాబు, సర్వేయర్ చిట్టిబాబు, వీఆర్వో వెంకటేశ్వరరావు, ఆనందరావుల పాత్ర ఉంది. వీరంతా కలిసి రికార్డులను తారుమా రు చేసి తన సోదరుడు సూరిబాబు రాజు పేరుతో ఉన్న డాక్యుమెం ట్లను అడ్డుపెట్టుకుని దొంగ రిజిస్ట్రేషన్లు చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**వీఆర్వో, తహసీల్దారు లంచం అడుగుతున్నారు**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన బాయమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 34 పరిధిలో అసైన్డ్ భూమి ఉంది. 2019 వరకు సక్రమంగా 'రైతు భరోసా' పొందిన ఈ భూమిని 2020లో అప్పటి ప్రభుత్వం ఆన్‌లైన్ రికార్డుల నుండి తొలగించి 'అనాధీనం'గా మార్చింది. దీనిపై తాను మరో 12 మంది రైతులు కోర్టును ఆశ్రయించాం. సుదీర్ఘ పోరాటం తర్వాత కోర్టు తమకి అనుకూలంగా తీర్పునిస్తూ క్లియర్ లెటర్ ఇచ్చింది. కోర్టు తీర్పు మేరకు రెవెన్యూ అధికారులు మిగిలిన 12 మంది పేర్లను ఆన్‌లైన్ చేసి వారికి పాసుపుస్తకాలు అందజేశారు. కానీ తమ పేరును మాత్రం కావాలనే పక్కన పెట్టా రు. దీనిపై కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా విచారణ నిమిత్తం వచ్చిన వీఆర్వో, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పని పూర్తి చేయడానికి "లంచం" డిమాండ్ చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**భూమి పేరుతో మోసం**

బాపట్లకు చెందిన సాయికృష్ణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..ఏలూరి వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి చెందిన 11 సెంట్ల స్థలం కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాను. 17 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించి అగ్రిమెంట్ చేయించుకున్నాను. అయితే 3 సెంట్లు మాత్రమే అతనికి సంబంధించినదని..మిగిలిన 8 సెంట్లు వేరే వ్యక్తి పేరు మీద ఉందని తెలిసింది. డబ్బును తిరిగి ఇవ్వాలని కోరగా నిరాకరించారు. దీనిపై నిలదీసినందుకు తన భార్యపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**రీ సర్వేలో తప్పుల తడక**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన వెంకట శివ ప్రసాద్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.183/2 నందు 2.58 ఎకరాల పూర్వార్జిత మెరక భూమి కలదు. రీ-సర్వేలో సర్వేయర్ 2.44 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు తేల్చారు. అదే సమయంలో దక్షిణ సరిహద్దులో ఉన్న నాయుడు శ్రీనివాసరావు అనే రైతుకు చెందిన ఆర్.యస్.నెం.183/1లో 1.96 ఎకరాలకు బదులుగా 2.17 ఎకరాలు ఉన్నట్లు రికార్డు చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**ఉద్యోగాల పేరుతో మోసం**

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన మణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పి.సుగుణ, తాను సాయి అనే వ్యక్తి నాశీట్ఖుశీవ ఎ=, ఖుశ్రీవం ఖుఅ నాశీశ్రీబఅశీఅం జశీఎజుఖుఅ పేరుతో తమ కుటుంబసభ్యులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఇందుకు రూ.6 లక్షలు ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా మరో రూ.2 లక్షలు నగదు రూపంలో మొత్తం రూ.8 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు తీసుకున్న తర్వాత ఉద్యోగాలు ఇప్పించకపోగా ఇంకా ఒక్కొక్కరు రూ.70 వేల చొప్పున అదనంగా ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**అనుమతులు లేకుండా షెడ్లు**

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నడికుడి గ్రామానికి చెందిన రామాంజనేయులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నంబర్ 127-10-2బి1 లో ఉన్న 1.80 సెంట్ల స్థలం తనకు వారసత్వంగా లభించింది. అయితే ఈ స్థలంలో కోలా హరినాథరెడ్డి, నలబోతుల ఓబిద్దయ్య అనే వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్లు నిర్మించారు. దీనిపై దాచేపల్లి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ నేటికీ ఆ అక్రమ కట్టడాలను తొలగిం చలేదు. హైకోర్టును ఆశ్రయించగా కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# అమరజీవి త్యాగమే భాషాప్రయుక్త రాష్ట్రాలకు బీజం



- ఆ మహనీయుని స్ఫూర్తిని కూటమి కొనసాగిస్తుంది
- జల్‌జవన్ మిషన్ ప్రాజెక్టులన్నింటికీ అమరజీవి పేరు
- విగ్రహావిష్కరణ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్
- పొట్టి శ్రీరాములు పేరిట ముద్రించిన పోస్టల్ కవర్ ఆవిష్కరణ

అమరావతి(చైతన్యరథం): భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు..తెలుగుజాతి ఉనికి కోసం, ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకోవడం ప్రతి ఆంధ్రుడి కర్తవ్యం.. అలాంటి మహనీయుడి చరిత్రను భవిష్యత్ తరాలు స్మరించుకునే విధంగా మన రాజధాని నడిబొడ్డున ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం గర్వంగా ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆయన ఆత్మబలి దానంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ గడ్డపై నీరు తాగుతున్న ప్రతి ఒక్కరికీ ఆయన త్యాగం గుర్తుకురావాలి...ఆ ఉద్దేశంతోనే జల్ జీవన్‌మిషన్ ద్వారా చేపట్టిన తాగునీటి పథకాలకు అమరజీవి జలధార అని నామకరణం చేసినట్టు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు గారి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళుతుందని చెప్పారు. సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా అమరావతిలో ఏర్పాటు చేసిన 58 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు పేరిట ముద్రించిన పోస్టల్ కవర్ ఆవిష్కరించారు. ఎవరి దేహ త్యాగం మీద ఈ రోజున తెలుగువారంతా స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారో ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి కర్తవ్యం. ఆయన చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహాన్ని ట్రస్ట్ ఇక్కడ ఏర్పాటు చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన మల్టివిలేజ్ స్కీమ్ వాటర్ గ్రిడ్ పథకానికి ఈ గడ్డపై నీరు తాగిన ప్రతిసారి ఆయన త్యాగాన్ని స్మరించుకో వాలన్న ఉద్దేశంతో పథకానికి "అమరజీవి జలధార" పేరు పెట్టామని తెలిపారు. నేడు ఆయన కుటుంబసభ్యుల పక్కన కూర్చునే అవకాశం లభించింది. మనకంటూ ఒక రాజధాని ఏర్పరుచుకుని, రాజధాని నడిబొడ్డున అమరజీవి విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ, మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రులు కందుల దుర్గేష్, సవిత, పలువురు శాసన సభ్యులు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాజేష్, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# నిధుల వేటలో ఆర్థిక మంత్రి పయ్యావుల

## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీ



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్... కేంద్ర ఆర్థికశాఖ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో విడివిడిగా భేటీ అయ్యారు. ఏపీకి ఆర్థిక సాయం, పెండింగ్ నిధుల విడుదలపై కేంద్రానికి వినతిపత్రాలు అందజేశారు. ఏపీ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కొన్ని వెసులుబాట్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కేంద్ర నిధుల వినియో గంపైనా అధికారులకు ఆయన వివరించారు.

రాయలసీమలోని వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సాయంపై చర్చించారు. రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పయ్యావుల భేటీ అయ్యారు. ఆయన వెంట ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, సానా సతీశ్ ఉన్నారు. ఎఫ్‌సీఆర్ కింద విదేశీ నిధులకు గతంలో కేంద్రం అను మతి రద్దు చేసింది. ఇది ఆర్డీటీ వ్యవహారాలకు సమస్యగా మారిందని, సంబంధిత శాఖలతో మాట్లాడి అడ్డంకులు తొలగించాలని రాష్ట్ర నేతలు కోరారు. వెంటనే చర్చలు జరుపుతానని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు హామీ ఇచ్చారు.

# ఐకానిక్ టవర్ల నిర్మాణంలో చారిత్రక ఘట్టం

***స్టీల్ డయాగ్రిడ్ పనుల ప్రారంభం - 2028 అక్టోబర్ నాటికి పూర్తి : మంత్రి పొంగూరు నారాయణ***



అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతిలో నవశకం మొదలైంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన హెచ్‌వోడీ, సచివాలయ టవర్ల నిర్మాణంలో కీలకమైన 'స్టీల్ డయాగ్రిడ్' అమర్చే పనులను పురపాలక మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. అత్యాధునిక డయాగ్రిడ్ టెక్నాలజీతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 53 లక్షల చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో ఐదు ఐకానిక్ భవనాలు రూపుదిద్దుకుంటున్నాయి. ఇందులో 47 అంతస్తులతో జీఏడీ టవర్, మరో నాలుగు టవర్లు 40 అంతస్తులతో ఆకాశహర్మ్యా లుగా నిలవనున్నాయి. ప్రజలకు పరిపాలనను చేరువ చేస్తూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా డిజైన్ చేసిన ఈ అద్భుత కట్టడాలను 2028 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్ల పనులు ముగింపు దశకు రాగా.. ట్రంక్ రోడ్లు, ప్రైవేట్ సంస్థల నిర్మాణాలతో అమరావతి శరవేగంగా విశ్వనగరంగా మారుతోంది. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాజధాని నిర్మాణాన్ని పట్టుదలతో పూర్తి చేస్తామని మంత్రి సందర్భంగా స్పష్టం చేశారు.

### మద్యం కేసులో అవినాశ్‌ను

# సుదీర్ఘంగా విచారించిన సిట్



విజయవాడ (చైతన్య రథం): వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో నిందితుడు ముప్పిడి అవినాశ్ రెడ్డి (ఏ7) తొలి రోజు విచారణ ముగిసింది. దాదాపు 7 గంటలపాటు సిట్ అధికారులు అతడిని ప్రశ్నించారు. వైద్య పరీక్షల తర్వాత గుంటూరు జైలుకు తరలించారు. మంగళ, బుధవారం కూడా అవినాశ్‌ను సిట్ అధికారులు విచారించనున్నారు. నిందితుడినుంచి కీలక సమాచారం రాబట్టాల్సి ఉందని.. ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని గతంలో సిట్ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇరుపక్షాల వాదనలు ముగియడంతో.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సిట్ అధికారులు కస్టడీకి తీసుకుని విచారించేందుకు ఇటీవల అనుమతించారు. ఈ క్రమంలోనే ఇవాళ సిట్ అధికారులు అతడిని విచారించి.. పలు వివరాలు రాబట్టినట్టు తెలుస్తోంది.

# సీమలో సెగ.. కోస్తాలో కూల్!

విశాఖపట్నం (చైతన్య రథం): ఏపీలో భిన్న వాతావరణం నెలకొంది. రాయలసీమ జిల్లాల్లో సోమవారం భానుడు నిప్పులు కురిపించాడు. రాష్ట్రంలోనే అత్యధికంగా అనంతపురంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 38.6 డిగ్రీలుగా నమోదైంది. కోస్తా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు కొంత తగ్గుముఖం పట్టాయి. వాతావరణ అనిశ్చితి ప్రభావంతో సోమవారం అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి జల్లులు కురిశాయి. రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటినుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. పిడుగులతోపాటు గంటకు గరిష్ఠంగా 50నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అంచనా వేస్తోంది. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని తెలిపింది. రాబోయే అయిదు రోజుల్లో కోస్తా జిల్లాల్లో ఎండ తీవ్రత కొంత తగ్గుముఖం పట్టనుంది.




# వాట్సాప్ నుంచే ఓపీ రిజిస్ట్రేషన్లు

## మనమిత్రలో అందుబాటులోకి ఆరోగ్యసేవలు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ పౌర సహాయక సేవ వ్యవస్థ 'మన మిత్ర వాట్సప్ నంబర్ 9552300009 ద్వారా ఆరోగ్య సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఈ నెంబర్‌కు వాట్సప్‌లో 'హాయ్' అని మెసేజ్ చేస్తే చాలు.. పొందాల్సిన ఆరోగ్య సేవల మెనూ తెరుచుకుంటుంది. అందులో 'ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ అపాయింట్‌మెంట్ సేవలు (ఓఆర్‌ఎస్)'ను ఎంచుకుంటే జిల్లా, ఆసుపత్రి, విభాగం, తదితర ఆప్షన్లు కన్పిస్తాయి. ఆధార్ అనుసంధానమైన మొబైల్ నంబర్ నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ కావాలి, మీ పూర్తి పేరు, పుట్టిన తేదీ, ఈ-మెయిల్, చిరునామా, పిన్ కోడ్, జిల్లా, రాష్ట్రం వివరా లు సమర్పించాలి. అంతే, టోకెన్ నంబర్ జనరేట్ అవుతుంది. చివరి నాలుగు నంబర్లు నమోదు చేస్తే... అపాయింట్‌మెంట్ బుక్ అవుతుంది. దాని ఆధారంగా కేటాయించిన సమయంలో ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలు పొందొచ్చు. సాధారణంగా అయితే, రోగి లేదా రోగి బంధువు ఆసుపత్రికి వెళ్లి ఓపీ టోకెన్ కోసం వరుసలో నిల్చోవాలి. వైద్యులను సంప్రదించాక మందుల కోసం మరోసారి క్యూలైన్లో నిల్చోవాలి. పైగా వెళ్లిన రోజు ఆ స్పెషలిస్ట్ వైద్యుల అందుబాటు, మందుల లభ్యతపై సరైన సమాచారం లేకపోతే ఆసుపత్రికి వెళ్లినా, పని కాకపోవచ్చు.

**రక్త నిల్వలు, మందుల వివరాలకు..**

'ఆరోగ్య శాఖలో రక్త నిల్వల ఆప్షనన్ను ఎంచుకుని జిల్లా పేరు నమోదు చేయాలి. ఏ, బీ, ఏబీ, ఓ, ఓహెచ్ రకాల పాజిటివ్, నెగెటివ్ రకాల రక్తం నిల్వల లభ్యత. సమాచారం వస్తుంది. దీని ఆధారంగా అత్యవసర వేళల్లో సేవలు పొందొచ్చు. ఇందులోనే ఔషధాలు, శస్త్రచికిత్స సామగ్రి లభ్యత సమాచారం ఎంచుకుని జిల్లా, ఆసుపత్రి వివరాలు సమర్పిస్తే, ఆయా ఆసుపత్రుల్లో మందులు, సర్జికల్స్ నిల్వల సమాచారం వస్తుంది.

**ఆరోగ్య కార్డుల సేవలకు..**

మన మిత్ర వాట్సప్ 'ఆరోగ్య కార్డు సేవలు' ఎంచుకుంటే. అందులో ఎన్టీఆర్ వైద్య సేవా ఆరోగ్య కార్డుకు సంబంధించిన సేవలు డిస్ప్లే అవుతాయి. ఎన్టీఆర్ వైద్య సేవా కార్డు అప్ డేషన్, ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు ప్రస్తుత స్థితిని తెలుసుకోవచ్చు. అప్ డేషన్ కోసం ఫిర్యాదు నమోదు చేసి, అవసరమైన పత్రాలు అప్‌లోడ్ చేయొచ్చు. జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స అందిస్తున్న ఆసుపత్రులు, ఆరోగ్య సేవల వివరాలు సులువుగా తెలుసు కోవచ్చు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) కింద ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా భద్రపరిచే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఆయుష్మాన్ భారత్ (అభా) గురించి తెలుసా (నో యువర్ అలా) ఆప్షన్ ఎంచుకుని, మొబైల్, ఆధార్ నంబర్లు నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదుచేసి లాగిన్ కాగానే.. రోగి పేరు, వయసు, అభా సంఖ్య, చిరునామా ప్రత్యక్ష మవుతాయి. ఏ ఆసుపత్రి నుంచైనా, ఎక్కడి నుంచైనా ఆరోగ్య సేవలు పొందాలనుకునేవారు 14 అంకెల అభా సంఖ్యను పొందే వీలు కల్పించారు.

# వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రైతన్నా.. మీకోసం

**● పార్వతీపురంలో రైతన్న సేవలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి ఆర్థికంగా రైతులు ఎదిగేందుకు రైతన్న మీకోసం వంటి పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం పార్వతీపురం మండలం చినబొండపల్లి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా రైతులను వ్యవసాయదారులను కలిసి ప్రభుత్వం అన్నదాతల కోసం అమలు చేస్తున్న పథకాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ఆధారంగా చేసుకుని నూతన సాగు విధానాలను అవలంబించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని, అంతేకాకుండా సాంప్రదాయక పంటలను పండించడ మే కాకుండా ఆధునిక సాగు పద్ధతులను అలవాటు చేసుకోవాలని, అందుకు ప్రభుత్వం వ్యవసాయదారులకు పూర్తి గా సహకరిస్తుందని, ఎన్నికల ముందు రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న 6వేల రూపాయలతోపాటు కూటమి ప్రభుత్వం 14వేలు కలిసి మొత్తం 20వేలు మూడు విడతలుగా రైతులకు అందించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫోటోను అంటించి వారి భూములు దోచుకోవడానికి కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో రైతుల ఫోటోలుతో పాటు, సర్వ హక్కులతో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని గుర్తు చేశారు.

# బూత్ స్థాయిలో టీడీపీని బలోపేతం చేయాలి

**●రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు ఆలోచనలు**

**●రాష్ట్ర యువత ఉపాధి కల్పన కోసం లోకేష్ ప్రయత్నం**

**●టీడీపీ నేత కిమిడి నాగార్జున వెల్లడి**



విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని.. అందుకోసం మనమంతా సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం కేంద్ర పార్టీ కార్యాలయం మంగళగిరిలో జరిగిన టీడీపీ నాయకులు శిక్షణ కార్యక్రమంలో నాగార్జున మాట్లాడారు. పలు అంశాలపై నాయకులుకు వివరించారు. చంద్రబాబు, కూటమి పాలన రాష్ట్రానికి ఎంతో అవసరమని చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో సంపద సృష్టికి నిరంతరం చంద్రబాబు తపన పడుతున్నారని వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు పడుతున్న కష్టాన్ని, కృషిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. బలహీనమైన బూత్‌ల్లో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కష్టపడుతున్నారు. ప్రభుత్వ వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టు పారదర్శకంగా భర్తీ చేస్తున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరిపి కంపెనీలు ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. లోకేశ్ పర్యవేక్షణలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతన్నా మీకోసంలో ఎమ్మెల్యే గౌతు శిరీషా



పలాస (చైతన్యరథం): వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి గ్రామంలో నిర్వహించిన "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతు సోదరులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, సాగు పరిస్థితులు మరియు వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులను తెలుసుకున్నారు. రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించి, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, సహాయ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించారు. రైతే దేశానికి వెన్నెముక అని నమ్ముతున్న ప్రభుత్వం, రైతు కుటుంబాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రైతుల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం



ఆమదాలవలస (చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆమదాలవలస పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి రాష్ట్ర పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భాషా ఆధారిత రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, ఆయన త్యాగఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజం కోసం చేసిన ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, కూటమి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం



విశాఖపట్నం పశ్చిమ (చైతన్యరథం): తెలుగు జాతి ఉనికిని, ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా, ప్రభుత్వ విప్ మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని శ్రీరాములు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ... 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, తెలుగు వారి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన శ్రీరాములు త్యాగాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన చూపిన పట్టుదల వల్లే నేడు మనకు ప్రత్యేక రాష్ట్ర గుర్తింపు లభించిందని గుర్తుచేశారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 56 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం అత్యంత గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విగ్రహం తెలుగు వారి ఆత్మగౌరవానికి మరియు నిరంతర స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమావతి, ఎపిడి చిరంజీవి, కార్పొరేటర్ దాడి రమేష్, కళింగవైశ్య సంఘం ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌కి వచ్చిన వినతుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**● అధికారులకు వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ ఆదేశం**



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రజాదర్బార్‌కి వచ్చిన వినతుల పరిష్కారంలో అలసత్వం వద్దని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్‌గోపాల్ ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కి వచ్చి అందజేసిన వినతులను పరిష్కరించాలన్నారు. సోమవారం ఉదయం వీఎంఆర్‌డీఏ కార్యాలయం 3వ అంతస్తు సమావేశ మందిరంలో మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్‌తో కలిసి ప్రజాదర్బార్‌లో పాల్గొని, ప్రజల నుంచి వినతులు అందుకున్నారు. ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతి సమస్య గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వినతులను, ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ముందుగా ప్రతీ సమస్యకు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. న్యాయ సంబంధిత సమస్యలను మినహాయించి, మిగిలిన వాటిని అన్ని పరిశీలించాలని కోరారు. వినతుల పరిష్కారంలో సిబ్బంది జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. ఈ ప్రజా దర్బార్‌కి మొత్తం 10 వినతులు రాగా, వాటిలో పరిపాలన పరమైన వినతులు అత్యధికంగా 7 వరకు రావటంతో మరో మూడు మిగతా విభాగాలకు చెందిన వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రణాళికాధికారిణి శిల్పా, ఎస్టేట్ అధికారి దయానిధి సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహకరించండి

**● పెండింగ్ పనులకు అనుమతులు మంజూరు చేయండి... మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కోరిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతం, వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాం. ఈ పనులు పూర్తి చేసేందుకు మున్సిపల్ అధికారులు పూర్తి సహకారం అవసరం" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూనే పెండింగ్లో ఉన్న కార్యక్రమాలు, చేపట్టవలసిన పనుల గురించి కౌన్సిల్ లో వివరించారు. ప్రధానంగా శానిటేషన్ సమస్య ఎక్కువగా ఉందని, డివిజన్లవారీగా శానిటేషన్ ఇన్స్పెక్టర్లను నియమించి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని, మున్సిపల్ అధికారులు ప్రధానంగా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. పాత గుంటూరు, ఏటుకూరు రోడ్డులో శ్మశాన వాటికల అభివృద్ధికి డిపిఆర్ పూర్తయిందని, కానీ ఆమోదం తెలపలేదని చెప్పారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెల్ఫేర్ స్థలంలో ఆసుపత్రి నిర్మాణంతోపాటు క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, దీనికి కౌన్సిల్ సహకారం అవసరమని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో మణి హాస్పిటల్ నుంచి బాలాజీ నగర్ వరకు, నాజ్ సెంటర్ నుంచి శనక్కాయల ఫ్యాక్టరీ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో 40 అడుగుల రోడ్లను అరవై అడుగులుగా విస్తరించామని వెల్లడించారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# దెందులూరులో వేడుకలా రైతన్నా మీకోసం కార్యక్రమం

**● రైతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలను వివరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



దెందులూరు (చైతన్యరథం): "వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ, ప్రతి రైతుకు ఆర్థిక అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన పంచ సూత్రాలను "రైతన్నా, మీకోసం" కార్యక్రమం ద్వారా రైతులకు చేరువ చేస్తున్నట్లు ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం పెదవేగి గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన "రైతన్నా...మీకోసం" కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్... ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెదవేగి గ్రామంలోని పలువురు రైతుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను, రైతన్న మీకోసం కార్యక్రమం విశిష్టతను, ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాల ప్రాముఖ్యతను స్వయంగా వివరించారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించడంతో పాటు స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద విడతల వారీగా రైతులకు డబ్బులు అందాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను కూడా తెలుసుకుంటూ, రైతు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలను ప్రతి రైతుకు చేరవేసే లక్ష్యంతో "రైతన్నా... మీ కోసం" కార్యక్రమం నిర్వహించటం జరిగిందని, కార్యక్రమం వారోత్సవాల్లో భాగంగా ఏడు రోజులు పాటు దెందులూరు నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రైతులకు పంచ సూత్రాల ప్రాముఖ్యతను వివరిస్తామని ప్రతిరోజు తాను కూడా స్వయంగా పలు గ్రామాల్లో జరిగే ఈ కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తూ అన్ని రంగాల ప్రజలకు అండగా నిలుస్తుందని, రైతులు, మహిళలు, పారిశ్రామికవేత్తలు, యువత విద్యార్థులు సహా అన్ని రంగాల ప్రజలు కూటమి ప్రభుత్వంలో సుపరిపాలనను అందుకుంటున్నారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం చిరస్మరణీయం

**●మండపేటలో పొట్టి శ్రీరాముల 125వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వేగుళ్ళ**

మండపేట (చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఆయన పోరాటాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా జిల్లా ఆర్యవైశ్యా సంఘం అధ్యక్షులు వాకచర్ల గుప్తా, మండపేట మండల ఆర్యవైశ్యా సంఘం అధ్యక్షులు కాళ్ళకూరి శ్రీనివాస్, 17వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కాళ్ళకూరి స్వరాజ్య భవాని, కూటమి నాయకులతో కలసి సోమవారం స్థానిక పెద్దకాలువ వంతెన వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొని 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ... అమరజీవి పొట్టిశ్రీరాములు తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. నిస్వార్ధ ఆశయాలు కలిగిన గాంధేయవాది, దేశభక్తుడు, కుల వివక్షను రూపుమాపేందుకు కృషి చేసిన సమతావాది పొట్టిశ్రీరాములు అని పేర్కొన్నారు.



# తెలుగుజాతి గుండెల్లో అమరజీవి : అయితాబత్తుల



అమలాపురం (చైతన్యరథం): తెలుగు జాతి గుండెల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్థాయిగా నిలుస్తారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు వ్యాఖ్యానించారు. సోమవారం అమలాపురంలోని గడియార స్తంభం, సర్కులర్ బజార్ వద్ద శ్రీరాముల విగ్రహానికి ఘన నివాళులర్పించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణాలను బలిదానం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని ఆనందరావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా అమలాపురంలోని గడియార స్తంభం వద్ద ఆయన చిత్రపటానికి, సర్కులర్ బజార్ వద్ద ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం శ్రీరాములు చేసిన 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారని, ఇది తెలుగుజాతి ఆయనకు ఇస్తున్న గొప్ప గౌరవమని పేర్కొన్నారు. కేవలం ఆంధ్ర రాష్ట్ర ప్రజలే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరి గుండెల్లో శ్రీరాములు చిరస్థాయిగా ఉంటారని పునరుద్ఘాటించారు.

# రైతన్నా! మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..

కురుపాం (చైతన్యరథం): వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలోని కేదారిపురం గ్రామంలో సోమవారం నాడు రైతన్నా! మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులు కోసం చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్తులో ఏం చేయబోతుందనే అంశాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగముగా అన్నదాత సుఖీభవ నిధులు రైతులు ఖాతాలో జమ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదే అని అన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు, ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# పంచ సూత్రాలను రైతులకు వివరించిన టీడీపీ నేత జ్యోతుల నవీన్



జగ్గంపేట (చైతన్యరథం): "వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ, ప్రతి రైతుకు ఆర్థిక అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన పంచ సూత్రాలను "రైతన్నా, మీకోసం" కార్యక్రమం ద్వారా రైతులకు చేరువ చేస్తున్నట్లు కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ తెలియజేశారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలో సోమవారం జరిగిన "రైతన్నా... మీకోసం" కార్యక్రమంలో ముఖ్య అతిథుగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏడి గరిమెళ్ల శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం, ఉద్యాన అధికారిని శ్రీవల్లితో కలిసి గ్రామంలోని పలువురు రైతుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను, రైతన్న మీకోసం కార్యక్రమం విశిష్టతను, ఇప్పుడు పీఎం కిసాన్ 2000 రూపాయలు అన్నదాత సుఖీభవ 4000 రూపాయలు సొమ్ముని అందజేయడం జరిగింది అని ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాల ప్రాముఖ్యతను స్వయంగా వివరించారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించడంతోపాటు స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల వారీగా రైతులకు డబ్బులు అందాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను కూడా తెలుసుకుంటూ, రైతు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ ఆరువేల రూపాయల సహాయం వల్ల కోతల జరుగుతున్న ఈ సమయంలో పంట పనులకు ఈ సొమ్ము ఎంతోఉపయోగపడుతుందని రైతులు సంతోషం వ్యక్తపరిచారు.

# రైతున్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి




గోపాలపురం (చైతన్యరథం): గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం గ్రామంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం" కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులతో కలిసి పొలాల్లోకి వెళ్లి మొక్కజొన్న పంటను పరిశీలించారు. పంట పరిస్థితులు, సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా రైతుల వద్ద నుంచి తెలుసుకున్నారు. అలాగే రైతులకు పంట సంరక్షణ, ఆధునిక సాగు పద్ధతులు మరియు దిగుబడులు పెంచుకునే విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు వ్యవసాయంలో మరింత అభివృద్ధి సాధించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకరించాలని సూచించారు. రైతులు ఎదుర్కొనే సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఉనికి పొట్టి శ్రీరాములు

**●కొవ్వూరులో నివాళులర్పించిన ఎమ్మెల్యే ముప్పిడి**



కొవ్వూరు (చైతన్యరథం): తెలుగు జాతి ఉనికిని, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి 'ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష.. మన భాషాభిమానానికి, ప్రాణత్యాగానికి, అలుపెరగని ప్రజాస్వామిక పోరాటానికి నిలువెత్తు నిదర్శనమని. నాటి ఆ చారిత్రక త్యాగాన్ని, తెలుగువారి ఐక్యతను స్మరించుకోవడానికి ఆయన 125వ జయంతి మనకందరికీ ఒక గొప్ప సందర్భమన్నారు. ఆయన చేసిన 58 రోజుల నిరాహార దీక్ష వ్యక్తిగత గుర్తింపు కోసం కాదు, అధికార కోసం కాదు. అది తెలుగు ప్రజల భాష, గుర్తింపు, ఆత్మగౌరవం కోసం చేసిన అత్యున్నత త్యాగం. ఆయన మరణం దేశ మనసాక్షిని మేల్కొలిపింది. ఆ త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి, భారతదేశ చరిత్రను ఒక కీలక మలుపు తిప్పింది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న ప్రతి అభివృద్ధికి, ప్రగతికి, ప్రతి అవకాశానికి పునాది అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగమే. ఆయన త్యాగం వల్లే తెలుగు ప్రజలు గౌరవంగా, గర్వంగా జీవిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీగా నిలిచిందన్నారు.

# త్యాగానికి నిలువెత్తు ప్రతిమ పొట్టి శ్రీరాములు

**◆ విజయవాడలో నివాళులర్పించిన టీడీపీ నేతలు**



1952లో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాటి ప్రభుత్వంపై పోరాటం చేసి 58 రోజులు ఆమరణ దీక్ష చేపట్టి తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఘన

విజయవాడ (చైతన్యరథం): త్యాగానికి నిలువెత్తు ప్రతిమ పొట్టి శ్రీరాములు అని పలువురు వక్తలు కొనియాడారు. విజయవాడ గురునానక్ కాలనీలోని పార్లమెంటరీ టీడీపీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ... నిజమైన త్యాగనిరతికి ప్రతి రూపం పొట్టి శ్రీరాములు అని, మైన నివాళి అర్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉడా మాజీ ఛైర్మన్ తూమాటి ప్రేమ్‌నాథ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, ఏపీ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ బోర్డు కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, నగర పాలక సంస్థ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, కామా దేవరాజ్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్ తదతరులు ఘన నివాళులు అర్పించారు.

# లాభసాటి వ్యవసాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**◆గొల్లపూడిలో 'రైతన్నా మీకోసం' పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



మైలవరం (చైతన్యరథం): లాభసాటి వ్యవసాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా డీప్ టెక్నాలజీ, ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, మంత్రిశాఖల మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఘనస్వాగతం పలికారు. రైతు ఇళ్లకు వెళ్లి, వారితో మమేకమై వ్యవసాయం, సాగు పద్ధతులు, గిట్టుబాటు ధర గురించి వాకబు చేశారు. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' కరపత్రాలు అందజేశారు. నీటి భద్రత, పంటల ప్రణాళిక, ఆధునిక సాంకేతికత, ఫుడ్ ప్రాసెసింగ్, మరియు మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... ఏటా రైతు కుటుంబానికి రూ.20వేల చొపు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద నిధులు అందిస్తున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో దాదాపు 30వేల మంది రైతులకు 2025-26 ఏడాదికి రూ.56.62 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతును రాజుగా నిలబెట్టాలనే సంకల్పంతో 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**◆'రైతన్న మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ**



గన్నవరం (చైతన్యరథం): రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం గన్నవరం గౌడపేటలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్నదాతల ఆర్థిక భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ - పి.యమ్. కిసాన్' పథకం రైతులకు ఎంతో ఊరటనిస్తోందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మూడు విడతలుగా ఒక్కో రైతు ఖాతాలో మొత్తం రూ. 20,000 ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం జమ చేసిందని ఆయన వెల్లడించారు. ఈ నెల 13వ తేదీన మూడవ విడత కింద రూ.6,000 గన్నవరం నియోజకవర్గం వేదిక గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేరుగా రైతుల ఖాతాల్లోకి చేశారని ఆయన గుర్తుచేశారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం బహుముఖ వ్యూహంతో ముందుకు వెళ్తోందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా పొట్టి శ్రీరాములు

**◆పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించిన కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ**




విజయవాడ (చైతన్యరథం): తెలుగువారి గుండెల్లో పొట్టి శ్రీరాములు చిరస్థాయిగా నిలిచిఉంటారని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. విజయవాడ పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు సోమవారంనాడు ఘనంగా జరిగాయి. గద్దె అనురాధతో పాటుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజధాని అమరావతిలో "స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్" పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి, ఉప ముఖ్యముంత్రి ఇతర పెద్దలు ఘనంగా అర్పించిన నివాళు లను, బహిరంగ సభను పెద్ద టీవీ ఏర్పాటు చేసి అందరికీ ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆమరణ దీక్ష నిర్వహించడం అంటే సాధారణ విషయం కాదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మనందరికీ స్ఫూర్తిగా ఉంటుందని అన్నారు. తెలుగువారి ప్రత్యేక గుర్తింపు కోసం పొట్టి శ్రీరాములు తన ప్రాణాన్ని త్యాగం చేశారని కొనియాడారు. తెలుగు వారి గుర్తింపు కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు.

# ఐకమత్యంతో పనిచేయాలి : ఎమ్మెల్యే కన్నా



సత్తెనపల్లి (చైతన్యరథం): ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నెలబెడదామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని రఘురాంనగర్ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... సంస్థాగత ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, కూటమి ప్రభుత్వ విజయాలను, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. అమరావతి రాజధాని రావటంతో మన భూముల విలువలు పెరిగాయని, గత ప్రభుత్వంలో రాజధాని ఎక్కడ అంటే పేరు చెప్పే పరిస్థితి కూడా లేదని, దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని, తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉన్నా 15 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి అందరికి ఇస్తామని మోసం చేసి ఒకరికే పరిమితం చేశారు. అన్నదాత సుఖీభవ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20వేలు, కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే జగన్ వాటిని చూసి ఓర్వలేక విషప్రచారాలు చేస్తున్నాడని మండిపడ్డారు.

# అభివృద్ధి నిరోధకంగా మారిన వైసీపీ

**◆పెట్టుబడులను అడ్డుకునేలా కోర్టుల్లో కేసులు వేయడం దుర్మార్గం**

**◆మండిపడ్డ ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ఐదేళ్లలో చేసిన పాపాలు రాష్ట్ర భవిష్యత్తుకు పెను శాపాలుగా మారాయని, లక్షల కోట్ల రూపాయులు అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్‌ను అప్పులు ఆంధ్రప్రదేశ్‌గా మిగిల్చిపోవడమే కాకుండా... తాజా అభివృద్ధి నిరోధకులుగా మారి మరింత నష్టాన్ని కలిగించడం దుర్మార్గమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. తప్పుడు ప్రచారాలతో రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులనుఅడ్డుకునేలా కోర్టుల్లో కేసులు వేయడం దారుణమన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టులు అడ్డుకోవడమంటే... నోటి దగ్గర కూడు లాక్కున్నట్లేనని అన్నారు. ఆఫర్ లెటర్లు ఇచ్చే కంపెనీలు కావాలో... కంపెనీలను తరిమేసే అఫిడవిట్ల కేసులు కావాలో ప్రజలకు తెలుసు కాబట్టే కూటమికి ప్రజలు పట్టం కట్టారని, అయినా వారి తీరులో ఏమాత్రం మార్పు రాకపోవడం విచారకరమన్నారు. టీడీపీ గూగుల్ సంస్థను తీసుకొస్తే... వైసీపీ గుండాయిజాన్ని ప్రోత్సహించింది. ఐదేళ్లుగా విశాఖను గంజాయికి, భూ కబ్జాలకు అడ్డాగా మార్చిన వైసీపీకి... ఈ రోజు అక్కడ ఐటీ కంపెనీలు రావడాన్ని జీర్ణించుకోలేక చవకబారు ఆరోపణలతో కేసులు వేయడం దిక్కుమాలిన చర్య అని మోహనకృష్ణ నిప్పులు చెరిగారు. విశాఖలో గూగుల్ సంస్థకు కేటాయించిన భూములపై వైసీపీ నాయకులు కేసులు వేయడాన్ని మన్నవ మోహనకృష్ణ తీవ్రంగా ఖండిస్తూ ఈ మేరకు సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ మరియు డేటా సెంటర్ పెట్టుబడిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ తిరుపతి ఎంపీ మద్దిలా గురుమూర్తి దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యం అత్యంత హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ధనదాహంతో ఐదేళ్ల పాలనలో వేలాది కంపెనీలు రాష్ట్రం నుంచి తరిమేశారని, విజనరీ లీడర్ చంద్రబాబు పాలనలో వస్తున్న పెట్టుబడులపై కుట్రలు పన్నడం జగన్‌రెడ్డి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ల్యాండ్ పాలసీపై కోర్టులో కేసు వేయగా రాయితీలు లేకుండా పరిశ్రమలు ఎలా వస్తాయని హైకోర్టే ప్రశ్నించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు వైసీపీ ఎంపీ మద్దిలా గురుమూర్తి భూముల కేటాయింపులపై పిల్ వేసి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని మోహనకృష్ణ ధ్వజమెత్తారు. 2014-19 మధ్య రాష్ట్రానికి వచ్చిన కంపెనీల్లో సగానికి పైగా సంస్థలను జగన్‌రెడ్డి ప్రభుత్వం తరిమేసిందని, టీసీఎస్, కీయా అనుబంధ పరిశ్రమలు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్ఎస్‌బీసీ, లులూ, బీఆర్ పెట్టి గ్రూప్స్, ఏపీపీ పేపర్ పరిశ్రమ, సింగపూర్ స్టార్లర్లు వంటి అనేక సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లాయని తెలిపారు. కూటమి పాలనలో కేవలం 20 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, 25 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. అభివృద్ధిలో కూటమి ప్రభుత్వంతో పోటీ పడలేక కోర్టుల్లో కేసులు వేసి రాష్ట్రాన్ని నాశనం చేయాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని, వైసీపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలను ప్రజలు నమ్మొద్దని మోహనకృష్ణ కోరారు.



# అమరజీవికి అఖండ నీరాజనాలు

### పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

ఒంగోలు (చైతన్యరథం): నగరంలోని సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కూటమి ప్రజాప్రతినిధులుతో అధికారులతో కలిసి శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ, తెలుగు ప్రజల భాషా గౌరవం, ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు ని పేర్కొన్నారు. ఆయన చేసిన 58 రోజుల నిరాహార దీక్ష తెలుగు జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచే త్యాగమని తెలిపారు. తెలుగు జాతికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహానీయుడు పొట్టి శ్రీరాములు త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి, తెలుగు ప్రజలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. త్యాగం ప్రతి తరానికి స్ఫూర్తి తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిర్మించిన స్టాట్యూఆఫ్ శాక్రిఫైస్‌కు తెలుగు ప్రజల తరపున అమరజీవి పొట్టి శ్రీరాములుకు అర్పించిన ఘన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఉడా చైర్మన్ రియాజ్ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ పాటించండి

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు

మార్కాపురం (చైతన్యరథం): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని కంభం బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల మార్కాపురం జిల్లా కేంద్రంగా మార్కాపురం పట్టణం ఏర్పాటు చేయటంతో ట్రాఫిక్ రద్దీ పట్టణంలో విపరీతంగా పెరిగిందని పోలీస్ శాఖ వారి రిక్వెస్ట్ మేరకు 20 లక్షల రూపాయలతో ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేశామని అన్నారు. వాహనదారులు తగు జాగ్రత్తలతో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఫాలో కావాలని క్రాస్ లైన్ వంటి పనులు చేయవద్దని తద్వారా పట్టణంలో ట్రాఫిక్కును నియంత్రిద్దామని వాహనదారులను కోరారు.

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఏర్పాట్ల పరిశీలన

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్ పడారుపల్లిలో ఈనెల 22వ తేదీన, ఉదయం 10 గంటలకు జరగనున్న 27 కోట్ల రూపాయలతో 240 పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను కార్పొరేషన్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. 23వ డివిజన్, పడారుపల్లిలో జరిగే 27 కోట్ల రూపాయలతో 240 పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొంటారని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, కో క్లస్టర్ ఇంచార్జ్‌లు టీడీపీ డివిజన్ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మగౌరవానికి ప్రతీక అమరజీవి

### టీడీపీ నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి చేజెర్ల వెంకటేశ్వరరెడ్డి



నెల్లూరు, (చైతన్యరథం): ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలుగురాష్ట్రం ఏర్పాటుకు తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని నివాళులు అర్పించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు కంభం విజయ రామిరెడ్డి, శాసనమండలి సభ్యులు బూదాటి రాధయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్ళపాక అనురాధ, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రవణయ్య లతో కలిసి టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి నివాళులు అర్పించారు. గతంలో ఒకే రాష్ట్రంలో అనేక భాషలు మాట్లాడే పరిస్థితి ఉన్న కారణంగా పలు సమస్యలు ఎదురయ్యేవి. పొట్టి శ్రీరాములు గారి పోరాటాలతో తెలుగు భాషా రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ ఆశయాలకొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధులు, అమరజీవి పొట్టి శ్రీరాములని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు పోరాటాలను జ్ఞప్తికి తెస్తూ నాడు ఎన్టీఆర్, నేడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులుగా అనేక కార్యక్రమాలను నిర్వహించి తమ ప్రభుత్వాల పాలనలో వారికి సముచితం గౌరవం కల్పించారన్నారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష కు గుర్తుగా 58 అడుగుల స్మారక కాంస్య విగ్రహంను అమరావతిలో ఏర్పాటు చేసి ఘన నివాళులు అర్పించిందన్నారు. తెలుగుజాతికి, సమాజానికి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన సేవలను మననం చేసుకుంటూ, వారి దివ్యస్మృతికి నెల్లూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కోట గురుబ్రహ్మం, పి యల్ రావు, బొల్లి నేని రామారావు, ధర్మవరపు సుబ్బారావు, పనబాక భూలక్ష్మి, డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు, షేక్ రసూల్, షేక్ అమ్ములా, వరికుంట్ల(రాజా)సురేష్, సాబీర్ ఖాన్, మన్నెం పెంచల నాయుడు, నన్నే సాహెబ్, గుమ్మడిపూడి కళ్యాణ్, బీవీ లక్ష్మీ, ధర్మవరపు గణేష్, అంకయ్య , హజరత్ కుమార్ శెట్టి, సోమిశెట్టి మధుసూదన్, యల్ సి రమణా రెడ్డి, గోవింద రాజులు, నెల్లూరు మురళి, ఉప్పు భాస్కర్, సురేంద్ర, మునుస్వామి, శ్రీదేవి, పద్మమ్మ, తనూజ, ప్రమీల, ఈదర శ్రీనివాసులు, వెంగయ్య, బుజ్జయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్‌లు, మౌజన్‌ల వేతనాలకు రూ. 45 కోట్లు విడుదల



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలోని మస్జిద్‌లలో సేవలందిస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌లకు ఆరు నెలల గౌరవ వేతనాలను విడుదల చేయడం వారికి ఎంతో ఉపశమనాన్ని కలిగించే నిర్ణయమని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. రాష్ట్రంలోని 5,000 మస్జిద్‌లలో సేవలందిస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌లకు 2025 అక్టోబర్ నుంచి 2026 మార్చి వరకు ఆరు నెలల కాలానికి ప్రతి మస్జిద్‌కు నెలకు రూ.15,000 చొప్పున గౌరవ వేతనం అందించేందుకు ప్రభుత్వం రూ.45 కోట్లు విడుదల చేయడం అభినందనీయమన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ, పవిత్ర రంజాన్ మాసంలో ఉపశమనంగా నిలిచే ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, అలాగే నిధుల విడుదలలో చొరవ చూపిన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కు అబ్దుల్ అజీజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్లు ప్రారంభోత్సవం

యర్రగొండపాలెం (చైతన్యరథం): రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం పేద మహిళలకు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ జరిగింది. ముస్లిం యూత్ సొసైటీ ఫౌండర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం పేద మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, ముస్లిం మత పెద్దలు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించడంతోపాటు అమరావతిలో ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు  చేతుల మీదుగా ఆవిష్కరించిన పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వర్చువల్‌గా తిలకించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

## పాల్గొన్న ఎమ్మెల్యే డ్టార్ బీసీ జయనాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే  డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే  అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, ఆయన జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన త్యాగాలు ఆంధ్ర ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సమాజానికి చెందిన ప్రముఖులను ఎమ్మెల్యే పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, కిరాణా వ్యాపారి శ్రీ ఎరన్న శెట్టి, వ్యాపారవేత్త శ్రీ నాగయ్య శెట్టిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, టౌన్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నాడని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి వాసవి నివాస్ లో సోమవారం నియోజకవర్గం లోని 36 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన రూ 58 లక్షల పదివేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్దకొడుకుగా అండగా నిలుస్తున్నాని పేర్కొన్నారు. పేద కుటుంబంలో ఎవరికైనా జబ్బు చేస్తే వాటిని నయం చేసుకోవడానికి లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెచ్చించి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకొనిపోయిన అలాంటి కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలిచి కొంత ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో రూ. 3 కోట్లకు 60 లక్షలకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించామని అన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక చెక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు



మంత్రాలయం (చైతన్యరథం): ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, యువ నాయకులు రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణను పురస్కరించుకుని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను ఎంపీడీఓ కార్యాలయంలో వీక్షించారు. అనంతరం మంత్రాలయం లో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ..."ఈరోజు మనం తెలుగు తల్లికి, తెలుగు ప్రజల కోసం గొప్ప త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఆయన త్యాగం వల్లే మనం గర్వంగా పిలిచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆయన చేసిన 58 రోజుల నిరాహార దీక్ష వ్యక్తిగత గుర్తింపుకోసం కాదు, అధికారంకోసం కాదు, తెలుగు ప్రజల భాష, గుర్తింపు, ఆత్మగౌరవం కోసం చేసిన అత్యున్నత త్యాగం అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీగా నిలిచింది. రాష్ట్ర గౌరవం కోసం త్యాగం చేసిన మహనీయులను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, డీపీవో భాస్కర్ గారు, ఎంపీడీఓ నూర్జహన్, సీఐ రామాంజులు, నియోజకవర్గ స్వర్ణంధ్ర ప్రొఫెషనల్ ఆఫీసర్ రాజు, అశోక్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటేష్, టౌన్ అధ్యక్షులు వరదరాజులు, ఆర్యవైశ్య సేవాసంగం అధ్యక్షులు వెంకటేష్ శెట్టి, ప్రహ్లాదశెట్టి, దామోదర్ గుప్తా, రమేష్, సూర్యప్రకాష్, వజన్న శెట్టి, సాయిరాం, కృష్ణయ్య శెట్టి, మురారి నాగరాజు, నగేష్, అశ్వత్ నారాయణ శెట్టి, ఫణిరాజు, మల్లి, రఘు, పవన్, డీసీసీ తిమ్మప్ప, రఘు, వెంకటేష్, సచివాలయం సిబ్బంది, పొదుపు సంఘం సిబ్బంది, టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెరిగిన పర్యాటకుల తాకిడి

## లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి స్పందన



నెల్లూరు (చైతన్యరథం):దేశంలో విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటూ ఉందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ప్రశ్నించారు ఈ అంశంపై వివరాలు ఆరా తీశారు. 2024లో విదేశీ పర్యాటకుల సంఖ్య  కరోనా కాలంతో పోలిస్తే దాదాపు 20 మిలియన్లకు చేరుకుందనేది వాస్తవమేనా, దేశంలోని సంభావ్య పర్యాటక ప్రదేశాలకు విదేశీ పర్యాటకుల రాకను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన ప్రచార విధానం, విదేశీ పర్యాటకులకు భారతీయ గమ్యస్థానాలను ప్రోత్సహించడంలో, సులభతరం చేయడంలో  ప్రచారం చేయడంలో విదేశాల్లోని భారత మిషన్ల పాత్ర, సానుకూల ఫలితాలను అందించిందో వివరించాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమాధానం ఇచ్చారు. దేశంలో అంతర్జాతీయ పర్యాటకుల రాకపోకలు 2024లో 20.57 మిలియన్లకు (తాత్కాలిక) చేరుకున్నాయనీ, ఇది 2019లో కరోనా మహమ్మారికి ముందు ఉన్న 17.91 మిలియన్ల కంటే  అధికమన్నారు. 2019 స్థాయిలతో పోలిస్తే 2024లో వృద్ధి 14.82శాాతం ఉందన్నారు.

# మడకశిరలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ

## పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ప్రముఖ సినీనటులు




మడకశిర (చైతన్యరథం): మడకశిర పట్టణం అమరాపురం బస్టాండ్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకం వల్ల జరిగే దుష్పరిణామాలు ద్విచక్ర వాహనంలో చోదకులు హెల్మెట్ తప్పకుండా వాడాలని హెల్మెట్ వాడకుండా ఉండడం వల్ల కలిగే ప్రాణ నష్టాల గురించి అవగాహన కార్యక్రమంలోటీడీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి  సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సినీ ప్రముఖ హీరో విష్ణు , సినీ నటి హెబ్బా పటేల్, అనన్య, ప్రముఖ కమెడియన్ రఘు, ఇండియన్ బ్లైండ్ క్రికెట్ కెప్టెన్ దీపిక పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశంలో గంజాయి నిర్మూలన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకుండా ఉండడం వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా ఉండాలని ఒక్కసారి డ్రగ్స్ వాడడం వల్ల వాళ్ళ జీవి తకాలం మొత్తం బానిసై ఉండాలి దానివల్ల వాళ్ళ కుటుంబ సభ్యుల మనుగడ కోల్పోవాల్సి వస్తుందని అసాంఘిక కార్యకలాపాలకు యువత ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు, ద్విచక్ర వాహనదారులు అతివేగం మంచిది కాదని ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ వల్ల వారి ప్రాణాలను కాపాడుకోవాల్సి వస్తుందని హెల్మెట్ లేని ప్రయాణం చాలా ప్రమాదమని ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబ భవిష్యత్తు కోల్పోవాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలందరూ డ్రగ్స్ వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల గురించి హెల్మెట్ వాడకుండా ఉండడం వల్ల జరిగే ప్రమాదాల గురించి ప్రజలలో పెద్ద ఎత్తున తీసుకొని వెళ్లి  రాష్ట్రంలో సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం ప్రథమ స్థానాల్లో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్ నెంబర్ శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు, మార్కెట్ రేట్ చైర్మన్ గురుమూర్తి, పట్టణ మరియు మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలు కూటమి నాయకులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# దుబాయ్ విమాన సేవలు పునఃప్రారంభం

దుబాయ్: దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి విమానాల రాకపోకలు మళ్లీ మొదలయ్యాయి. ముందుజాగ్రత్త చర్యగా నిలిపివేసిన విమానాలను ఇప్పుడు కొన్ని ముఖ్యమైన ప్రాంతాలకు మాత్రమే పరిమితంగా నడుపుతున్నట్లు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ప్రకటించింది. కార్యకలాపాలకు ఆటంకం కలగడంతో కొన్ని విమానాలను అల్ మక్తౌమ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించారు. పరిస్థితి మెరుగుపడుతుండటంతో విమానాల రాకపోకలను దశలవారీగా పునరుద్ధరిస్తున్నారు. ప్రముఖ విమాన సంస్థ ఎమిరేట్స్ కూడా తన సర్వీసులను మళ్లీ ప్రారంభించింది. గల్ఫ్ ప్రాంతంలో భారతీయ దౌత్య కార్యాలయాలు పరిస్థితిని సునిశితంగా పరిశీలిస్తున్నాయని, స్థానిక అధికారులు, భారత కమ్యూనిటీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని భారత ప్రభుత్వం తెలిపింది. అబుదాబీలోని భారత రాయబార కార్యాలయం, దుబయ్‌లోని భారత కాన్సులేట్ ఎప్పటికప్పుడూ భారతీయ సమాజంతో తాజా సమాచారాన్ని పంచుకుంటోంది. ప్రభావితమైన ప్రయాణికులకు అవసరమైన సలహాలను కూడా అందిస్తోంది.

**● భారతీయుల కోసం హెల్ప్‌లైన్లు**

ప్రయాణ ఏర్పాట్లు లేదా డాక్యుమెంట్లకు సంబంధించి భారతీయులకు సాయం చేసేందుకు హెల్ప్‌లైన్లు, సపోర్టు చానళ్లను ఏర్పాటు చేసినట్టు రాయబార కార్యాలయం తెలిపింది. "దుబయ్‌లో పరిస్థితి అనుకున్నంత ప్రమాదంగా లేదు. డ్రోన్లు లాంటివి ఎగురుతున్నాయి. కానీ, వాటిని అడ్డుకుంటున్నారు" అని మార్చి 13న యూఏఈ నుంచి దిల్లీకి తిరిగి వచ్చిన రాశీ ఏఎన్ఐకు తెలిపారు. సున్నితమైన ప్రదేశాల ఫొటోలను, వీడియోలను తీయద్దని, వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేయద్దని భారతీయ పౌరులకు భారత ప్రభుత్వం సూచనలు జారీ చేసింది.

**● వీసాల గడువు మార్చి 31 వరకు పొడిగింపు**

ఇదిలాఉండగా యూఏఈలో వీసాల గడువు ముగిసిన భారతీయులు మార్చి 31 వరకు ఆ దేశంలోనే ఉండొచ్చని భారత రాయబార కార్యాలయం తెలిపింది. యుద్ధం వల్ల తిరిగి రాలేకపోతున్న ప్రజలకు నెలరోజుల పాటు ఈ అవకాశాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. గల్ఫ్ ప్రాంతంలో భారతీయ దౌత్య కార్యాలయాలు పరిస్థితిని సునిశితంగా పరిశీలిస్తున్నాయని, స్థానిక అధికారులు, భారత కమ్యూనిటీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని భారత ప్రభుత్వం తెలిపింది. అబుదాబీలోని భారత రాయబార కార్యాలయం, దుబయ్‌లోని భారత కాన్సులేట్ ఎప్పటికప్పుడూ భారతీయ సమాజంతో తాజా సమాచారాన్ని పంచుకుంటోంది. ప్రభావితమైన ప్రయాణికులకు అవసరమైన సలహాలను కూడా అందిస్తోంది.

# బే ఏరియాలో ఘనంగా రంగుల పండుగ



కాలిఫోర్నియా: కాలిఫోర్నియాలోని శాన్ హోసె డౌన్‌టౌన్ (డిస్కవరీ మెడో) వేదికగా అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్ (ఏఐఏ), బాలీ 92.3 సంయుక్త ఆధ్వర్యంలో హోలీ వేడుకలు వైభవంగా నిర్వహించారు. బే ఏరియాలోని 50కి పైగా భారతీయ స్వచ్ఛంద సంస్థల మద్దతుతో జరిగిన ఈ వేడుక ఆహ్లాదకరంగా సాగింది. ఈ వేడుకకు సుమారు 15 వేల మందికి పైగా సందర్శకులు తరలివచ్చారు. ఈ వేడుకకు కాంగ్రెస్ సభ్యుడు సామ్ లిక్కార్డో, అసెంబ్లీ సభ్యుడు యాష్ కాల్రా, ఫ్రీమాంట్ మేయర్ రాజ్ సల్వాన్, కాంగ్రెస్ సభ్యుడు ఖన్నా కార్యాలయం నుంచి టామ్ పైక్, శాంటాక్లారా కౌంటీ సూపర్‌వైజర్ బెట్టీ దుయాంగ్, శాన్‌జోస్ డౌన్‌టౌన్ అసోసియేషన్, బ్రియాన్ కర్ట్జ్, సన్నీవేల్ సిటీ కౌన్సిల్ సభ్యుడు మురళి శ్రీనివాసన్, ఫ్రీమాంట్ సిటీ కౌన్సిల్ సభ్యుడు యాంగ్ షావో, శాన్ జోస్ సిటీ కౌన్సిల్ సభ్యులు డొమింగో కాండెలా, బియెన్ డోన్, డేవిడ్ కోహెన్ హాజరయ్యారు. సంజీవ్ గుప్తా సీపీఏ గ్రాండ్ స్పాన్సర్‌గా వ్యవహరించగా..ప్లాటినం స్పాన్సర్‌గా రియల్టర్ లావణ్య దువ్వి, ట్రావెల్ పార్టనర్‌గా ట్రావలోపాడ్ వ్యవహరించింది. రియల్టర్ నాగరాజ్ అన్నయ్య, మంత్ర ఇండియా, చాట్ భవన్ ఫుట్ స్పాన్సర్లుగా వ్యవహరించారు. ఇన్‌స్టా సర్వీస్, ఆజాద్ ఫైనాన్షియల్స్, అపెక్స్, కావ్య ఫుడ్స్, వాచీ సిల్క్, మై పర్స్ వంటి పలు సంస్థలు కూడా సహకారం అందించాయి. భారత్‌లోని అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 50కి పైగా కమ్యూనిటీ సంస్థలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. ఇందుకు కృషి చేసిన స్వచ్ఛంద సేవకులకు, సహకరించిన సంఘాలకు, స్పాన్సర్లకు ఏఐఏ బృందం కృతజ్ఞతలు తెలియజేసింది. ఏఐఏ ఒక లాభాపేక్ష లేని సంస్థ. అమెరికాలో నివసిస్తున్న భారతీయ సంతతికి చెందిన ప్రజల సాంస్కృతిక, సామాజిక సంబంధాలను పెంపొందించడం, మన వారసత్వాన్ని భావితరాలకు అందించడం సంస్థ ఉద్దేశం.



# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

## హూస్టన్ కాన్సులేట్ జనరల్ డి.సి.మంజునాథ్

హూస్టన్: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని హూస్టన్ కాన్సులేట్ జనరల్ డి.సి.మంజునాథ్ పేర్కొన్నారు. హూస్టన్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. సమష్టి అభివృద్ధి ప్రాముఖ్యతను, సమాజాన్ని తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. ఏ ప్రాంతమైనా సమగ్రాభివృద్ధి సాధించాలన్నా, మార్పు రావాలన్నా మహిళల పాత్ర ముఖ్యమన్నారు. అలాగే ఈ సంవత్సరపు ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే థీమ్ అయిన గివ్ టు గెయిన్‌ను కూడా ప్రస్తావించారు.

హూస్టన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రేణు కథోం మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రభావితం చేసిన వ్యక్తుల్లో ముఖ్యంగా తన తల్లి పాత్ర గురించి వివరించారు. అలాగే మన చుట్టూ ఉన్న వ్యక్తులకు సహాయాన్ని అందించాలని, దాతృత్వ భావనతో ఉండాలని కూడా పిలుపునిచ్చారు. సమాజంలో మహిళ ఎంత ప్రముఖమైన పాత్రను పోషిస్తుందో వివరించారు.

మరోవైపు సీతా రిసోర్సస్ సంస్థ సీఈవో, మార్కెటింగ్ వ్యూహకర్త ప్రదీప్ ఆనంద్ ఆధ్వర్యంలో ప్యానల్ చర్చ కూడా జరిగింది. ఈ ప్యానల్‌లో Carol McCutcheon (షుగర్ ల్యాండ్ నగర మేయర్), పూజా జెస్రాణి (నాసా ఫ్లైట్ డైరెక్టర్), సునందా వశిష్ట్ (రాజకీయ విశ్లేషకురాలు, కాలమిస్టు) పాల్గొన్నారు. వీరు నాయకత్వం, పట్టుదల, సమాజంతో అనుసంధానం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కాగా అత్యంత ప్రభావవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇది మూడోసారి. వరుసగా మూడు సంవత్సరాల పాటు నిర్వహిస్తూ వస్తోంది. చర్చలో పాల్గొన్న వారు తమ ఆలోచనలు పంచుకుని కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రేరణగా నిలిచారు.



# మీ సంయమనం, ఓర్పు అభినందనీయం

## స్పీకర్ ఓంప్రకాశ్‌కు ప్రధాని మోదీ కితాబు



లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల తీసుకొచ్చిన అవిశ్వాస తీర్మానం కేవలం స్వార్థ ప్రయోజనాల కోసమే తప్ప మరొకటి కాదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ఆ పార్టీలో రాజవంశ మనస్తత్వం"లో కూరుకుపోయిన కొందరు వ్యక్తులు ప్రజాస్వామ్య వ్యవస్థలను తమ గుప్పిట్లో ఉంచుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. విపక్ష తీర్మానం వీగిపోయిన నేపథ్యంలో ఆదివారం ఓం బిర్లాకు ప్రధాని లేఖ రాశారు. "అవిశ్వాస తీర్మానాన్ని తిరస్కరిస్తూ నిర్ణయాత్మకంగా వ్యవహరించి ప్రతిపక్షాల రాజకీయ దుష్ప్రవర్తనను తిప్పికొట్టిన సభ్యులను నేను అభినందిస్తున్నాను. తీర్మానం వీగిపోయాక పార్లమెంటరీ చరిత్ర, స్పీకర్ విధులు, నియమాల ప్రాధాన్యంపై సభలో మీరు చేసిన ప్రకటన శ్రద్ధగా విన్నాను. మీ సంయమనం, ఓర్పు అభినందనీయం" అని పేర్కొన్నారు. ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ లేఖను స్పీకర్ ఓం బిర్లా 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. "భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సంప్రదాయాలు, నియమ నిబంధనలపై మీరెప్పుడూ అచంచల విశ్వాసం చూపించారు. మీ ఈ సందేశం ప్రజాప్రతినిధులు అందరికీ స్ఫూర్తిదాయకం. మన స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ రచయితలు వేసిన నైతిక పునాదిని ఇది బలోపేతం చేస్తుంది" అని ఓం బిర్లా ప్రధానికి బదులిచ్చారు.

### సభా నియమాలపై స్పీకర్ లేఖలు

లోకసభలో కొందరు సభ్యులు బ్యానర్లు, ప్రకార్డులు, పోస్టర్లు ప్రదర్శిస్తూ అనుచిత వ్యాఖ్యలకు దిగడంపై స్పీకర్ ఓం బిర్లా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సభలో సభ్యులందరూ క్రమశిక్షణను, ఉన్నత నైతిక ప్రమాణాలను పాటించేలా చూడాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీల నేతలకు ఆయన లేఖలు రాశారు. ప్రజాస్వామ్య సంస్థల గౌరవం, ప్రతిష్టను కాపాడుకోడానికి తీవ్రంగా ఆలోచించి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అందులో పేర్కొన్నారు.



# నెతన్యాహూ బతికే ఉన్నారు

## ఇజ్రాయెల్ రాయబారి అజార్ వెల్లడి

ఇరాన్‌పై దాడులకు ప్రధాని మోదీ పర్యటనకు మధ్య ఎలాంటి సంబంధం లేదని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ వెల్లడించారు. ఈ దాడులు, మోదీ పర్యటనకు లింక్ చేస్తూ జరుగుతోన్న చర్చను తోసిపుచ్చారు. ఈ మేరకు సోమవారం జాతీయ వార్తా ఏజెన్సీతో మాట్లాడారు. ప్రధాని మోదీ పర్యటనకు ముందే మా ప్రాంతంలో పరిస్థితులు అస్థిరంగా ఉన్న సంగతి తెలిసిందే. మోదీ వెళ్లిన 2 రోజుల తర్వాత ఈ ఆపరేషన్ చేపట్టేందుకు మాకు అవకాశం లభించింది" అని అజార్ పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత ఫిబ్రవరి 25, 26 తేదీల్లో భారత ప్రధాని ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఆ సందర్భంగా బెంజమిన్ నెతన్యాహుతో పలు అంశాలపై చర్చలు జరిపారు. ఆ తర్వాత. రెండు రోజులకు ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్ , అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై ఇటీవల కాంగ్రెస్ విమర్శలు చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల పెరుగుదలకు భారత్ మద్దతు ఉందన్న భావన ప్రధాని పర్యటన కలిగిస్తోందని హస్తం పార్టీ నేత సల్మాన్ ఖుర్షీద్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. నెతన్యాహు ప్రాణాలు కోల్పోయారంటూ నెట్టింట్లో జరుగుతన్న ప్రచారాన్ని అజార్ తోసిపుచ్చారు. తమ ప్రధాని జీవించే ఉన్నారని వెల్లడించారు. ఆయన ఒక కాఫీ షాప్‌నకు వెళ్లిన వీడియో ఏఐది కాదని, నిజమైనదేనని తెలిపారు. ఈ యుద్ధం వేళ పెద్దఎత్తున అసత్య ప్రచారం చక్కర్లు కొడుతోందన్నారు.

### ఖమేని విమానం ధ్వంసం: ఇజ్రాయెల్

ఇరాన్ ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. నిన్న రాత్రి మెహ్రాబాద్: ఎయిర్ పోర్టుపై జరిగిన దాడిలో మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీకి చెందిన వ్యక్తిగత విమానం ధ్వంసమైనట్లు నెతన్యాహు సేనలు వెల్లడించాయి.

# యుద్ధ మేఘాలతో స్తంభించిన ఆకాశయానం

## 5, 500 విమానాల రద్దు : కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అగ్రరాజ్య స్థావరాలపై దాడుల పేరిట ఈ ప్రాంతంలోని దేశాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ప్రయోగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి ఇప్పటివరకు 5,500కు పైగా విమానాలు రద్దయినట్లు పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో వెల్లడించారు. ఇందులో భారత విమానయాన సంస్థలకు చెందిన 4,335, విదేశీ సంస్థలకు చెందిన 1,187 విమానాలు ఉన్నాయని తెలిపారు. పశ్చిమాసియాలో గగనతలం మూసివేతల కారణంగా ఈమేరకు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ప్రస్తుత సంక్షోభ సమయంలో విమానయాన కార్యకలాపాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. పౌర విమానయానశాఖ, డీజీసీఏలు పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. అవకాశం లభించినప్పుడల్లా విమానాలు నడుపుతున్నాం.

ఇలా ఇప్పటివరకు దాదాపు 2.10 లక్షల మందిని చేరవేశాం. ఇప్పటికీ కొన్ని గగనతలాలు మూసిఉన్నాయి. అవి అందుబాటులోకి వచ్చి, సురక్షిత పరిస్థితులు, ఏర్పడినప్పుడే విమానాల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకోగలవు" అని ప్రశ్నోత్తరాల సమయంలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానం ఇచ్చారు. గతేడాది డిసెంబరులో ఇండిగో విమానాలు పెద్దసంఖ్యలో రద్దయిన వ్యవహారంలో, ప్రయాణికులకు ట్రావెల్ కూపన్ల రూపంలో రూ.169.92 కోట్ల మేర పరిహారం ఇప్పటికే అందినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అనేక చర్యలు. తీసుకుంటోందని చెప్పారు. ప్రయాణికులకు మరింత పరిహారం చెల్లించేలా విమానయాన సంస్థతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.

# మోగిన ఎన్నికల నగారా

నాలుగు కీలక రాష్ట్రాలు, ఓ కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ పోరుకు ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. తమిళనాడులో వచ్చే నెల 23న ఒకే దశలో ఓటింగ్ పూర్తికానుంది. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తి రేపుతున్న పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతల్లో (ఏప్రిల్ 29న 152 స్థానాలకు, 20న 142 సీట్లకు) పోలింగ్ జరగనుంది. వీటన్నింటి ఫలితాలు మే 4న వెలువడతాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బిసింగ్ సంధు, వివేక్ జోషి ఢిల్లీలో ఆదివారం ఈ మేరకు వివరాలు: వెల్లడించారు. షెడ్యూలు ప్రకటనతో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్లయింది. మొత్తంగా వీటిలో 624 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, 17.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. మరోవైపు– గోవా, కర్ణాటక, నాగాలాండ్, ( పురల్లోని 5 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న.. గుజరాత్, మహారాష్ట్రలోని 3 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23న ఉప ఎన్నికలు జరగనున్నాయి. వీటి ఫలితాలూ మే 4న వెలువడతాయి. కేరళ, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికలకు నోటిఫికేషన్ సోమవారం యెడుదలవుతుంది. తమిళనాడు ఎన్నికలతోపాటు బెంగాల్లో తొలి విడతకు ఈ నెల 30న, బెంగాల్ రెండో విడతకు ఏప్రిల్ 2న నోటిఫకేషన్ జారీ చేస్తారు. సీఈసీ పదవి నుంచి తనను తప్పించేందుకు విపక్షాలు పార్లమెంటులో తీర్మానం కోరడంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు జ్ఞానేశ్ కుమార్ స్పందించలేదు.

# దీదీపై సువేందు అధికారి పోటీ



ఎన్నికల నగారా మోగిన మరుసటి రోజే భాజపా తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్థానమైన భవానీపుర్ నుంచి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సుమేదు అధికారిని బరిలోకి దింపింది. నందిగ్రామ్ నుంచి కూడా ఆయనే పోటీ చేయనున్నారు. కోల్కతా నడిబొడ్డున ఉన్న భవానీపుర్ నియోజకవర్గం 2011 నుంచి తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. మరోవైపు, కేరళ అసెంబ్లీ ఎన్నికలకు కూడా భాజపా 47 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ నేమమ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. మరో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన క్కు కూడా తొలి జాబితాలో చోటు దక్కింది. 2024 లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై పోటీ చేసి ఓడిపోయిన నవ్య హరిదాస్‌ను భాజపా అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపింది. కేరళలో మొత్తం 140 అసెంబ్లీ సీట్లకు ఏప్రిల్ 9న ఎన్నికలు



జరగనుండగా పశ్చిమ బెంగాల్ లో రెండు విడతల్లో (ఏప్రిల్ 23న 152 స్థానాలకు, 29న 142 సీట్లకు) పోలింగ్ నిర్వహించనున్నారు.

# రూ. పదికోట్లకు కేంద్రమంత్రి కుమార్తె పరువునష్టం దావా

ప్రపంచవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎపిస్టీన్ ఫైల్స్ సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ కుమార్తెకు ఎప్స్టీన్ ఫైల్స్‌తో సంబంధం ఉన్నట్టు సామాజిక మాధ్యమాల్లో వార్తలు వైరల్ అవుతున్నాయి. తనపై ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారవమ్‌పై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ వారిపై రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేసినట్లు హర్దీప్ సింగ్ కుమార్తె తెలియజేశారు. సెక్స్ కుంభకోణం నడిపిన ఎప్స్టీన్, అతడి నెట్వర్క్ తో సంబంధం ఉందంటూ సోషల్ మీడియా వేదికగా తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని కేంద్ర మంత్రి కుమార్తె కోర్టుకు వెల్లడించారు. గతనెల 22 నుంచి కొందరు. గుర్తుతెలియని వ్యక్తులు తనని టార్గెట్ చేసి సోషల్ మీడియాల తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆమె ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేశారు.

# ట్రంప్ టార్గెట్‌లో ఖర్గ్!

- నాలుగు దశల్లో గ్రౌండ్ ఆపరేషన్‌కు ప్రణాళిక
- ఇరాన్ ఇంధన రంగానికి ఖర్గ్ కీలకం
- అమెరికా స్వాధీనం చేసుకుంటే.. అంతర్జాతీయ మార్కెట్లపై బలమైన ప్రభావం

యుద్ధం ప్రారంభమై, సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీని అంతమొందించి రెండు వారాలు దాటినా.. ఇరాన్‌లో పాలనాయంత్రాంగం మాత్రం కొనసాగుతోంది. దీంతో వెనెజువెలా మాదిరిగానే ఇక్కడి వనరులపై పెత్తనం చేయాలన్న ట్రంప్ ఆశ తీరలేదు. అందుకే.. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టు ఖర్గ్ ఐలాండ్‌పై కన్నేసిన అమెరికా అధ్యక్షుడు.. ఇప్పుడు ఏకంగా దాన్ని ఆక్రమించాలని ప్రణాళికలు చేస్తున్నారు. ఇప్పటికే తమ దళాలు జరిపిన దాడుల్లో అక్కడ చాలాభాగం ధ్వంసమైందని, మరిన్ని దాడులు జరగొచ్చని ట్రంప్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు స్వాధీనం అవకాశాలను పరిశీలిస్తున్నారని అమెరికా అధికారులను ఉటంకిస్తూ యాక్సియోస్ కథనం పేర్కొంది.

హర్మూజ్‌లో అంతరాయాలు కొనసాగితే.. ఈ దిశగా ట్రంప్ సేనలు ముందుకు వెళ్లనున్నాయని తెలుస్తోంది. అందుకోసం బలగాలు గ్రౌండ్ ఆపరేషన్‌కు దిగాల్సిఉంటుంది. "ఖర్గ్ ద్వీపంలో గ్రౌండ్ ఆపరేషన్‌కు సంబంధించి అధ్యక్షుడు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. హర్మూజ్‌ను తెరిచే ప్రయత్నాలు నిలిచిపోతే మాత్రం.. ఆ ఆలోచన మారొచ్చు" అని వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఈ ద్వీపం కీలకం కావడంతో దాని స్వాధీనం గురించి ఆలోచిస్తున్నారని మరో అధికారి వెల్లడించారు. ఇరాన్‌లో అమెరికా భూతల దాడులకు సిద్ధమైతే.. ఇరాన్ ప్రతీకార దాడులకు దిగే అవకాశముంది. గల్ఫ్ దేశాల్లోని చమురు పైప్‌లైన్లు ముఖ్యంగా సౌదీ అరేబియాలోని చమురు క్షేత్రాలను టార్గెట్ చేయొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.



**నాలుగు దశల్లో గ్రౌండ్ ఆపరేషన్..**

ఖర్గ్‌పై దాడుల్ని ట్రంప్ మద్దతుదారులు ప్రశంసిస్తున్నారు. తన చమురు హబ్‌పై నియంత్రణ కోల్పోతే.. ఇరాన్ నాశనం అవుతుందని యూఎస్ సెనెటర్ లిండ్సే గ్రాహమ్ వ్యాఖ్యలు చేశారు. ఖర్గ్‌ను నియంత్రించేవారు.. యుద్ధం స్వరూపాన్ని నియంత్రించగలరన్నారు. ఈ ఆపరేషన్ నాలుగు దశల్లో జరగొచ్చని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తొలుత ద్వీపంలోని ఇరాన్ రాడార్లు, గగనతల రక్షణ వ్యవస్థలు, యాంటీ షిప్ క్షిపణుల బ్యాటరీలపై భారీగా దాడులు జరగొచ్చు. దానిద్వారా గ్రౌండ్ ఆపరేషన్ చేసే దళాలకు ప్రమాదం తగ్గుతుంది. తర్వాత ఐలాండ్లో ఉత్తరభాగంలో ఉండే ఎయిర్‌స్ట్రిప్‌ను స్వాధీనం చేసుకోవడంపై దృష్టిపెడతాయి. ఆ ఎయిర్‌స్ట్రిప్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ నియంత్రణలో ఉంది. ఒకసారి దానిని స్వాధీనం చేసుకున్న తర్వాత యూఎస్ దళాలను సి-130 సూపర్ హెర్క్యులెస్, చినూక్ హెలికాప్టర్లతో తరలించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత చమురు నిల్వ క్షేత్రాలవంటి కీలకమైన మౌలిక సదుపాయాలను స్వాధీనం చేసుకునే దిశగా అవి కదులుతాయి. తుది దశలో లాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్ (యాంఫీబియస్ ట్రాన్స్‌పోర్ట్ డాక్) నుంచి మరిన్ని దళాలను తరలిస్తారు. ఈ నౌకలతో సముద్రమార్గం ద్వారా బలగాలను యుద్ధ క్షేత్రానికి తీసుకువస్తుంటారు. అలాగే ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్ ఇరాన్ దళాలనుంచి వచ్చే ముప్పును పసిగట్టి దాడి చేసేందుకు సమీప జలాల్లో గస్తీ తిరుగుతుంటాయి.

ఇరాన్ ఇంధన రంగానికి ఈ ఖర్గ్ ఐలాండ్ అత్యంత కీలకం. పర్షియన్ గల్ఫ్ ఉన్న ఈ ద్వీపం నుంచే ప్రధానంగా ఆ దేశ చమురు ఎగుమతులు జరుగుతుంటాయి. అందుకే దీనిని ఇరాన్ ఆర్థిక కిరీటంగా అభివర్ణిస్తుంటారు. ఈ టర్మినల్లో ఒకేసారి 10 సూపర్ ట్యాంకర్లు లోడ్‌చేసే అవకాశం ఉంటుంది. రోజుకు ఏడు మిలియన్ బ్యారెళ్లమేర లోడింగ్ సామర్థ్యం కలిగిఉంది. ప్రస్తుతం ఇరాన్‌పై బాంబుల వర్షం కురుస్తున్నప్పటికీ.. ఈ ద్వీపంలో కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయి. ఇరాన్ తీరానికి 25-30 కి.మీ దూరంలో ఉండే ఈ ఐలాండ్.. తన చమురు ఎగుమతుల్లో 90శాతం ఇక్కడి నుంచే నిర్వహిస్తోంది. సహజ మంచినీరు కలిగిన అతి కొద్ది గల్ఫ్ ద్వీపాల్లో ఇది ఒకటి కావడం గమనార్హం. దీంతో ఇక్కడ శతాబ్దాలుగా వాణిజ్య కార్యకలాపాలు జోరందుకున్నాయి. దేశ చమురు క్షేత్రాలకు, అంతర్జాతీయ మార్కెట్లకు మధ్య ప్రధానమైన లింక్‌గా మారిపోయింది. ఇప్పుడు అమెరికా దీనిని స్వాధీనం చేసుకుంటే.. అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం ఎలా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# హర్మూజ్ రక్షణకు రండి

**ట్రంప్ పిలుపు.. వస్తామంటూ చైనా షరతు**



ఇరాన్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హర్మూజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు ముందుకురావాలని ట్రంప్ పలు దేశాలను కోరారు. ఈ విషయంపై చైనా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. హర్మూజ్ రక్షణకు తాము ముందుకురావాలంటే.. పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఇరువర్గాలకు సూచించారు. ఈ ఘర్షణలవల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, ప్రాంతీయ శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నాయన్నారు. ఉద్రిక్తతలు మరింత పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని లిన్ జియాన్ అమెరికాకు సూచించారు. ప్రస్తుత ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమని పేర్కొన్నారు. ఈనెల చివర్లో ట్రంప్ బీజింగ్ పర్యటన గురించి అమెరికాతో చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకోవడంలో ఈ పర్యటన కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆదివారం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో మీడియాతో ట్రంప్ మాట్లాడుతూ.. హర్మూజ్ ప్రాంతంలో చైనా ప్రయోజనాలే ఎక్కువని వ్యాఖ్యానించారు. ఆ జలసంధిని రక్షించేందుకు ముందుకురావాలని బీజింగ్‌కు పిలుపునిచ్చారు. ఆ దేశమిచ్చే సమాధానాన్ని బట్టి బీజింగ్ పర్యటనకు వెళ్లాలా, వాయిదా వేయాలా? అనే విషయంపై నిర్ణయం తీసుకుంటానన్నారు.

**తిరస్కరించిన ఆస్ట్రేలియా, జపాన్**

అయితే, కీలక సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలు తిరస్కరిస్తున్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హర్మూజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, అక్కడ ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు యుద్ధ నౌకలను మోహరించాలని ట్రంప్ ఏడు దేశాలను కోరారు. అయితే ఆయన పిలుపును ఆస్ట్రేలియా, జపాన్ తిరస్కరించాయి. హర్మూజ్ వద్దకు మేం ఎలాంటి నౌకలను పంపడం లేదని ఆస్ట్రేలియా వెల్లడించింది. జపాన్‌నుంచి అలాంటి స్పందనే వచ్చింది. మారిటైమ్ సెక్యూరిటీ ఆపరేషన్లను పరిగణలోకి తీసుకోవడం లేదని జపాన్ పేర్కొంది. యుద్ధ నౌకలను పంపించడంపై నిర్ణయం తీసుకునేముందు అమెరికాతో చర్చలు జరుపుతామని దక్షిణకొరియా వెల్లడించింది. పశ్చిమాసియా చమురుపై ఆధారపడిన దేశాలు హర్మూజ్‌ను కాపాడేందుకు ముందుకురావాలని ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. అయితే ఆ దేశాల పేర్లు మాత్రం వెల్లడించలేదు. ఈ ప్రాంతంలో చైనా ప్రయోజనాలే ఎక్కువని వ్యాఖ్యానించడం తెలిసిందే. అయితే ఆ జలసంధిని రక్షించేందుకు చైనా ఏదైనా కూటమిలో చేరుతుందా..? లేదా..? అనే విషయాన్ని మాత్రం పేర్కొనలేదు.

# ఇంధన ట్యాంక్‌పై డ్రోన్ దాడి

**దుబాయ్ విమానాశ్రయం మూసివేత**

పశ్చిమాసియాలోని పలు దేశాలపై ఇరాన్ దాడులు తీవ్రం చేస్తోంది. సోమవారం తెల్లవారుజామున దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో డ్రోన్ల దాడులు జరిగినట్టు స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఓ డ్రోన్ ఇంధన ట్యాంకును ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో విమానాశ్రయంలోని అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేసి, విమానాశ్రయాన్ని మూసివేసినట్టు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ అధికారులు వెల్లడించారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు సిబ్బందికి సేఫ్టీ నోటీసు జారీ చేశారు. విమానాల స్టేటస్ తెలుసుకునేందుకు విమానయాన సంస్థలను సంప్రదించాలని ప్రయాణికులకు సూచించారు. పలు విమానాలను దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంనుంచి అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్టు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. ఇంధన ట్యాంకుకు అంటుకున్న మంటలను ఆర్పేందుకు దుబాయ్ సివిల్ డిఫెన్స్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమీపంలోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంధన ట్యాంక్‌పై దాడి నేపథ్యంలో ఈ ప్రాంతంలోని కీలకమైన ఇతర మౌలిక సదుపాయాలవద్ద భద్రత పెంచినట్టు అధికారులు వెల్లడించారు.

**వెనక్కివచ్చిన ఎమిరేట్స్ విమానం..**

సోమవారం తెల్లవారుజామున కొచ్చినుంచి దుబాయ్ వెళ్లిన ఎమిరేట్స్ విమానం సోమవారం తిరిగి కొచ్చికి చేరుకున్నట్టు అధికారులు వెల్లడించారు. అది బయల్దేరిన కొద్దిసేపటి తర్వాత దుబాయ్ విమానాశ్రయం మూసివేసినట్టు సమాచారం అందడంతో విమానాన్ని వెనక్కి మళ్లించినట్టు తెలిపారు.



# లెబనాన్‌లో ఐడీఎఫ్ గ్రౌండ్ ఆపరేషన్



లెబనాన్‌లోని హిజ్బుల్లా మిలిటెంట్లను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ రక్షణ దళాలు గ్రౌండ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ ట్యాంకర్లు రంగంలోకి దిగాయి. ఉత్తర ఇజ్రాయెల్‌లోని నివాసితుల రక్షణకు గ్రౌండ్ ఆపరేషన్ చేపట్టినట్టు ఐడీఎఫ్ పేర్కొన్నది. లెబనాన్‌లో ఉన్న ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ చేపట్టినట్టు ఐడీఎఫ్ తన ప్రకటనలో వెల్లడించింది. సైనిక బలగాలు లెబనాన్‌లో అడుగుపెట్టడానికి ముందు కీలక ప్రాంతాలపై వైమానిక దాడులు చేసినట్టు ఐడీఎఫ్ పేర్కొంది. చాలావరకు టెర్రరిస్టు టార్గెట్లను పేల్చివేసినట్టు పేర్కొన్నది. ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై హిజ్బుల్లా దాడి చేస్తున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ జరిపిన దాడుల వల్ల లెబనాన్‌లో సుమారు 800మంది పౌరులు మృతిచెందినట్టు తెలుస్తోంది. దీంట్లో వందకుపైగా చిన్నారులున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు నిర్వహిస్తున్న దాడిపై పోప్ లియో స్పందించారు. తక్షణమే యుద్ధాన్ని విరమించాలని కోరారు. హింస ద్వారా స్థిరత్వాన్ని ఎన్నటికీ సాధించలేరన్నారు. వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో ఆదివారం జరిగిన ప్రార్థనల్లో ఆయన ప్రసంగించారు. పశ్చిమాసియా ప్రజలు రెండు వారాలుగా భయానకమైన హింసను అనుభవిస్తున్నట్టు చెప్పారు. దాడులవల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల తరపున ప్రార్థన చేస్తున్నట్టు తెలిపారు. స్కూళ్లు, ఆస్పత్రులు, రెసిడెన్షియల్ ప్రాంతాలపై జరిగిన దాడులవల్ల అనేకమంది మరణించినట్టు చెప్పారు. హింసతో న్యాయం జరగదని, స్థిరత్వం.. శాంతి స్థాపించలేరన్నారు. యుద్ధంతో వివాదాలను పరిష్కరించే ప్రక్రియ సరైంది కాదన్నారు.

# ఇరాన్ తీవ్ర హెచ్చరిక!

జెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌కు సాయంచేస్తే.. వాళ్లనూ టార్గెట్ చేస్తామని ప్రకటన

ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా కొనసాగిస్తోన్న ఆపరేషన్‌లో అమెరికా విమాన వాహక నౌక జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ ఎర్రసముద్రంలో తనవంతు సహకారాన్ని అందిస్తోంది. ఈ క్రమంలో ఆ నౌకకు మద్దతిస్తున్న లాజిస్టికల్, సర్వీస్ సెంటర్లకు ఇరాన్ తీవ్ర హెచ్చరికలు చేసింది. ఈ క్యారియర్ గ్రూప్‌నకు సపోర్ట్ సెంటర్లుగా వ్యవహరిస్తున్న సంస్థలను టార్గెట్ చేసుకుంటామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ ప్రభుత్వానికి చెందిన ప్రెస్ టీవీలో ఓ ప్రకటన విడుదల చేసింది. ఇరాన్‌పై యుద్ధం మొదలుపెట్టడానికి ముందు జెరాల్డ్ నౌక కరేబియన్ సముద్రం నుంచి పశ్చిమాసియా దిశగా ప్రయాణించింది. దాడులు ప్రారంభించిన అనంతరం సూయజ్ కాలువ మీదుగా ఎర్ర సముద్రంలోకి ప్రవేశించింది. ప్రస్తుతం ఈ నౌక ఎర్ర సముద్రంనుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా ఓడరేవు వైపు ప్రయాణిస్తున్నట్టు చైనా వాణిజ్య జియో స్పేషియల్ సంస్థ విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాలు చూపిస్తున్నాయి. దీనివల్ల ఇరాన్‌కు ప్రత్యక్ష ముప్పు పొంచి ఉండడంతో ఈ ప్రకటనను విడుదల చేసినట్టు అధికారులు వెల్లడించారు. అమెరికా విమాన వాహక నౌక కదలికలను ఇరాన్ దళాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయని ఐఆర్జీసీ అధికారులు వెల్లడించారు. నౌక ఇరాన్ సరిహద్దులోకి ప్రవేశించిన వెంటనే దాడులు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అమెరికాకు చెందిన మరో విమాన వాహకనౌక అబ్రహం లింకన్‌పై ఇటీవల తాము దాడి చేయడంతో.. అది గల్ఫ్ జలాలనుంచి వెనక్కి తగ్గిందని పేర్కొన్నారు.

# అక్కడ ఐపీఎల్ మ్యాచ్‌లు



## కర్ణాటక ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఐపీఎల్ 2026 సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో పలు కీలక అప్‌డేట్స్ వస్తున్నాయి. తాజాగా మరో క్రేజీ న్యూస్ బయటకు వచ్చింది. ఐపీఎల్ మ్యాచ్‌లు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించుకునేందుకు కర్ణాటక సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రత, సంసిద్ధత చర్యలపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న అనంతరం సోమవారం విధాన సౌధలో హోం మంత్రి జి.పరమే శ్వర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హోం మ్యాచ్‌లకు చిన్నస్వామి స్టేడియం వేదిక ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మైదానంలో ఆర్సీబీ ఐదు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. అలాగే బెంగళూరుకు రెండో హోమ్ గ్రౌండ్ అయిన రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మరో రెండు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. ఐపీఎల్‌లో ఒక ప్లేఆఫ్ మ్యాచ్ బెంగళూరు లో నిర్వహించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. గతేడాది ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 11 మంది మరణించారు. ఈ నేపథ్యంలో జస్టిస్ కున్హా అధ్యక్షతన కమిటీ వేశారు. ఆ నివేదిక సిఫార్సులను అనుసరించి, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఐపీఎల్ 2026లో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణకు క్రౌడ్ మేనేజ్‌మెంట్, భద్రత చర్యలను ప్రవేశపెట్టిందని కార్యదర్శి సంతోష్ మీనన్ తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా 35,000 మంది ప్రేక్షకులకు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. అలాగే చివరి నిమిషంలో రద్దీని నివారించడానికి మ్యాచ్‌కు 3, 4 గంటల ముందే స్టేడియం గేట్లను తెరవనున్నారు. మహిళలు, పిల్లలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో.. టికెట్ కలిగి ఉన్న ప్రేక్షకులకు మెట్రోలో ఉచితంగా ప్రయాణం చేసేందుకు కర్నాటక ప్రభుత్వం అనుమతించింది.




## మా జట్టుకు ట్రోఫీ అందించడమే లక్ష్యం

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. తన ప్రదర్శ నలతో ప్రపంచం దృష్టికి ఆకర్షించుకున్నాడు. 13 ఏళ్లకే ఐపీఎల్ లో అడుగుపెట్టి.. ఆడిన రెండో మ్యాచ్‌లోనే సెంచరీతో చెలరేగి ఆశ్చర్యపర్చాడు. ఇటీవల జరిగిన అండర్ 19 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఏకంగా 175 పరుగులు చేసి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున వైభవ్ ప్రాతినిధ్యం వహిస్తోన్నాడు. మరికొద్ది రోజుల్లో ఐపీఎల్ 2026 ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. బీసీసీఐ 'నమన్ అవార్డ్స్ 2026' సందర్భంగా ఐపీఎల్ గురించి వైభవ్ సూర్యవంశీ ప్రస్తావించాడు. 'ఈ ఐపీఎల్ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ట్రోఫీని గెలిపించడమే ప్రస్తుతం నా ముందున్న ప్రధాన లక్ష్యం. నా ప్రదర్శన జట్టుకు బాగా ఉపయోగపడాలి. జట్టు విజయాల్లో నా వంతు పాత్ర పోషించాలని కోరుకుంటున్నాను. ఓ యువ ఆటగాడికి తొలి ఐపీఎల్ క్యాంప్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. నాకు కూడా అలాగే అనిపించింది. రాహుల్ ద్రవిడ్ సర్ నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. ఆయన నుంచి క్రికెట్‌కు సంబంధించి పలు సలహాలు, సూచనలు తీసుకున్నాను. జట్లులోని సీనియర్ ఆటగాళ్ల నుంచి కూడా మంచి అనుభవం సంపాదించాను' అని వైభవ్ వెల్లడించాడు.

**ఆనందంగా ఉంది..**

'బీసీసీఐ నమన్ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో నా అండర్ 19 ప్రపంచకప్ విజేత సహచరులను, కోచ్‌లను మళ్లీ కలవడం చాలా ఆనందంగా ఉంది. ప్రపంచ కప్‌లో భారత్‌కు ట్రోఫీ గెలిపించడం ఎంతో ప్రత్యేకం. ఈ అవార్డ్స్ వల్ల నా సహచరు లను కలిసే అవకాశం దక్కింది' అని అన్నాడు.

# పాక్-బంగ్లా మ్యాచ్‌లో హైడ్రామా

## చెలరేగిన మరో వివాదం



బంగ్లాదేశ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో పాక్ 1-2 తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. ఆఖరి మ్యాచ్‌లో 11 పరుగుల తేడాతో బంగ్లా విజయం సాధించింది. అయితే సిరీస్ ప్రారంభం నుంచి పాక్ ఏదో ఒక అంశంతో వార్తల్లో నిలుస్తూ వస్తోంది. రెండో వన్డేలో సల్మాన్ అఘా రనౌట్ తీవ్ర వివాదాస్పదమైంది. క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించారంటూ బంగ్లా ఆటగాళ్లపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మరో వివాదం తెరపైకి వచ్చింది. మూడో వన్డేలో బంగ్లాదేశ్ రివ్యూ వివాదానికి తావిస్తోం ది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో చివరి ఓవర్‌ను బంగ్లా బౌలర్ రిషాద్ హుస్సేన్ వేశాడు. ఐదో బంతి లెగ్‌సైడ్ వైపు వెళ్లింది. అప్పుడు క్రీజులో షాహీన్ అఫ్రిది ఉన్నాడు. అయితే బంగ్లా జట్టు వైడ్ బాల్ విషయమై కాకుండా ఎల్బీడబ్ల్యూ కోసం రివ్యూకి వెళ్లింది. రిప్లేలో బంతిని బ్యాట్ తాకినట్లు తేలింది. దీంతో అంపైర్ దాన్ని లీగల్ డెలివరీగా తేల్చాడు. అయితే బంగ్లా జట్టు రివ్యూ కోల్పోయింది. కానీ అసలు వివాదం ఇక్కడే మొదలైంది. డీఆర్ఎస్ రివ్యూ టైమ్ ఆన్ కాలేదని.. తెరపై రిప్లేను చూసిన తర్వాత బంగ్లా ప్లేయర్లు రివ్యూకు వెళ్లారని పాక్ ఆరోపిస్తోంది. ఈ మేరకు మ్యాచ్ అనంతరం హెడ్ కోచ్ మైక్ హెస్సన్ మ్యాచ్ రిఫరీ నియాముర్ రషీద్‌ను కలిసి ఈ విషయంపై ఐసీసీకి అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆఖరి బంతికి అఫ్రిది స్టంపౌట్ అవ్వడంతో పాక్ 11 పరుగుల తేడాతో ఓడింది.

## విమర్శలు బాధగా ఉంటుంది: అభిషేక్‌శర్మ




టీ20 ప్రపంచ కప్ 2026లో టీమిండియా స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ భారీ అంచనాలతో బరిలోకి దిగి ఆరంభంలో పరుగులు చేయడానికి కాస్త ఇబ్బంది పడిన విషయం తెలిసిందే. వరుసగా మూడు డకౌట్లు అయి అభిమానులను తీవ్ర ఆందో ళనకు గురి చేశాడు. ఆ తర్వాత తిరిగి పుంజుకుని ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని.. జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. అయితే అభిషేక్ శర్మ ఫామ్‌లో లేనప్పుడు తనపై వచ్చిన విమర్శల గురించి గుర్తు చేసుకున్నాడు. 'పొట్టి ప్రపంచ కప్‌లో వరుసగా డకౌట్లు అయి నప్పుడు చాలా కుంగిపోయా. ఆ సమయంలో కెప్టెన్ సూర్యకు మార్ యాదవ్, కోచ్ గంభీర్ మద్దతు ఇచ్చారు. విమర్శలు ఎదుర్కొన్న కొత్తలో చాలా బాధగా ఉంటుంది. కానీ నెమ్మదిగా వాటికి అలవాటు పడతాం. భారత్‌లో ఇలాంటివి మామూలే. ఎందుకంటే అభిమానులు మనపై భారీగా అంచనాలు పెట్టుకుంటారు. టీ20 ప్రపంచ కప్‌లో వరుసగా డకౌట్లు అయిన తర్వాత కెప్టెన్ సూర్య, కోచ్ గంభీర్, హార్దిక్ పాండ్య నా దగ్గరకు వచ్చారు. 'నీ ఫోన్ తీసి.. సోషల్ మీడియా యాప్‌లు తక్షణమే డిలీట్ చేయ్' అని చెప్పారు. సోషల్ మీడియాలో విమర్శల ప్రభావం నాపై పడకుండా ఉండేందుకు వాళ్లు ఈ పని చేయించారు. ఎందుకంటే ప్రతి ఒక్కరూ చాలా సలహాలు ఇచ్చేవాళ్లు. అలా ఆడు ఇలా ఆడు అని చెప్పేవాళ్లు. మనం ఒక్కోసారి సత్తా చాటగలుగుతాం. ఒక్కోసారి రాణించలేక పోతాం. ఒక క్రికెటర్‌కు ఇదంతా సాధారణ విషయం' అని అభిషేక్ చెప్పుకొచ్చాడు.

## న్యూజిలాండ్‌కు మరో భారీ ఎదురు దెబ్బ!

దక్షిణాఫ్రికాతో న్యూజిలాండ్ ఐదు మ్యాచుల టీ20 సిరీస్ ఆడుతున్న సంగతి తెలిసిందే. తొలి మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో సౌతాఫ్రికా కివీస్‌పై విజయం సాధించింది. ఈ ఓటమి లో ఉన్న న్యూజిలాండ్ జట్టుకు మరో భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ ఇష్ సోధీ గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. ప్రొటీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో సోధీ బొటన వేలుకు గాయమైంది. స్కానింగ్ చేయగా.. బొటనవేలు ఎముక విరిగినట్లు తేలింది. నాలుగు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని సోధీకి వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌కు ఈ రైటార్మ్ స్పిన్నర్ దూరమయ్యాడు. తొలుత చిన్నపాటి గాయమని అందరూ భావించారు. అయితే స్కానింగ్‌లో వేలు విరిగినట్లు రావడంతో ఈ సిరీస్ మొత్తానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిగిలిన రెండు టీ20 మ్యాచులకు కూడా సోధీ దూరం కానున్నాడు. న్యూజిలాండ్ బౌలింగ్ విభాగంలో సోధీ కీలక పాత్ర పోషిస్తాడనే విషయం అందరికీ తెలిసిందే. తనదైన స్పిన్‌తో ప్రత్యర్థులను టెన్షన్ పెడుతుంటాడు. మరోవైపు సౌతాఫ్రికాతో జరిగే రెండో టీ20కి లాకీ ఫెర్గూసన్ కివీస్ జట్టులో చేరనున్నాడు. టీ20 ప్రపంచ కప్ 2026 ఫైనల్లో భారత్ చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ .. స్వదేశంలో సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడుతోంది. ఇదిలా ఉంటే కివీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్ ద్వారా నలుగురు సౌతాఫ్రికా ఆటగాళ్లు అరంగేట్రం చేయడం విశేషం. ఇరు జట్ల మధ్య హామిల్టన్ వేదికగా మంగళవారం రెండో టీ20 జరగనుంది.




## న్యూయార్క్ మారథాన్.. గుల్వీర్‌కు కాంస్యం



న్యూఢిల్లీ: భారత లాంగ్ డిస్టెన్స్ రన్నర్ గుల్వీర్ సింగ్ న్యూయార్క్ సిటీ హాఫ్ మారథాన్‌లో మూడో స్థానంతో కెరీర్‌లో సరికొత్త మైలురాయిని అందుకొన్నాడు. ప్రపంచ మేటి అథ్లెట్లు పాల్గొన్న 21.1 కి.మీ మారథాన్‌లో గుల్వీర్ 59 నిమిషాల 42 సెకన్ల టైమింగ్‌తో రేసును పూర్తి చేసి కాంస్యం దక్కించుకున్నాడు. అడ్రియాన్ (దక్షిణాఫ్రికా, 59:30)కు స్వర్ణం, జొహైర్ (అమెరికా, 59:41)కు రజతం దక్కాయి. 2020 ఢిల్లీ మారథా న్‌లో అవినాష్ సబ్లే (గంటా 30 సెకన్లతో) నమోదుచేసిన జాతీయ రికార్డు కంటే గుల్వీర్ అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. కానీ, న్యూయార్క్ మారథా న్ను రికార్డుకు అర్హమైనదిగా పరిగణించకపోవడంతో గుల్వీర్ ప్రదర్శన రికార్డుకెక్కలేదు.

చైతన్య రథం

# సినిమా

మంగళవారం 17 మార్చి 2026 X


# షూటర్ స్టోరీకి లవ్ టచ్!




సౌత్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం "విశ్వనాథ్ అండ్ సన్స్"పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మిస్తున్నాయి. తాజాగా సినిమాకు సంబంధించిన టీజర్ విడుదలైంది. భావోద్వేగాలతో నిండిన స్పోర్ట్స్ డ్రామాగా ఉండబోతుందని అర్థమవుతోంది. ముఖ్యంగా షూటర్ స్పోర్ట్స్‌పర్సన్ జీవితాన్ని, అతని కష్టాలు, విజయాలు, వ్యక్తిగత జీవితం చుట్టూ కథ నడుస్తున్నట్టు టీజర్‌లో చూపించారు. ఇందులో హీరో పాత్రకు గాఢమైన భావోద్వేగాలు, జీవితంలో ఎదురైన పోరాటాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో సూర్యకు జోడీగా మమిత బైజు నటిస్తోంది. టీజర్‌లో వీరి మధ్య ఉండే ప్రేమకథ కూడా కథలో కీలక పాత్ర పోషించనున్నట్టు కనిపిస్తోంది. ముఖ్యంగా హీరో 40 ఏళ్ల వయసులో ఎదుర్కొనే ప్రేమకథను దర్శకుడు హృద్యంగా చూపించబోతున్నట్టు టీజర్ చెబుతోంది. టీజర్‌లో విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. షూటింగ్ రేంజ్‌లో జరిగే సన్నివేశాలు, స్పోర్ట్స్ నేపథ్యంతో రూపొందించిన సన్నివేశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. వెంకీ అట్లూరి గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాలోనూ భావోద్వేగాలను ప్రధానంగా చూపించబోతున్నట్టు టీజర్ స్పష్టం చేస్తోంది.

# హోంబలేతో ఆ మూడే..!



రెబల్‌స్టార్ ప్రభాస్‌తో ప్రతిష్టాత్మక చిత్రనిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ మూడు సినిమాలు నిర్మించేందుకు ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి ప్రభాస్‌కు భారీ మొత్తంలో అడ్వాన్స్ కూడా అందించినట్టు వార్త కొన్నిరోజుల క్రితం మీడియాను షేక్ చేసింది. అయితే, ఆ మూడు సినిమాలు ఏంటి? దర్శకులెవరు? అనే విషయంలో మాత్రం క్లారిటీ లేదు. తాజా సమాచారం ప్రకారం ఈ వ్యవహారంపై క్లారిటీ వచ్చినట్టు తెలుస్తున్నది. ఈ మూడు సినిమాల్లో మొదటిది 'సలార్-2: సౌర్యాంగపర్వం'. ప్రభాస్‌తో హోంబలే వారే 'సలార్' చిత్రాన్ని నిర్మించారు. ఆ సినిమా భారీ సక్సెస్ సాధించింది. ప్రభాస్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ముందు నిర్మించే సినిమా 'సలార్-2' అని తెలిసింది. ఇక రెండో సినిమా.. మలయాళంలో కిష్కింధకాండ, ఏకో చిత్రాలను తెరకెక్కించిన దింజిత్ అయ్యథాన్ దర్శకత్వంలో ఉంటుందట. దీనికి సంబంధించిన కథను కూడా సదరు దర్శకుడు సిద్ధంచేశారట. అలాగే 'అమరన్'ఫేం రాజ్‌కుమార్ పెరియసామి కూడా ఇటీవలే ప్రభాస్‌కి ఓ కథ వినిపించారట. దాదాపు ప్రభాస్‌తో హోంబలే నిర్మించే మూడు సినిమాలు ఇవే అవుతాయని వినికిడి. అయితే ప్రభాస్ మాత్రం ప్రస్తుతం స్పిరిట్, ఫౌజీ, కల్కి-2 షూటింగ్స్‌లో బిజీగా ఉన్నారు. అవి పూర్తయితే తప్ప నెక్స్ట్ కమిట్‌మెంట్స్ గురించి ఆలోచించలేరు.

# దిగ్గజాలకు 'ఆస్కార్' నివాళి



అత్యంత ప్రతిష్టాత్మక వేదిక ఆస్కార్‌పై భారతీయ సినీ పరిశ్రమకు అరుదైన గౌరవం దక్కింది. 98వ ఆస్కార్ వేడుకల సందర్భంగా అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ తమ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నివాళి విభాగంలో భారతదేశానికి చెందిన నలుగురు దిగ్గజ కళాకారులను స్మరించింది. 2025-2026 ఆస్కార్ వేడుకల మధ్య కాలంలో కన్నుమూసిన ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రముఖ సినీ కళాకారులను గుర్తుచేసుకుంటూ అకాడమీ "2025 మరియు 2026 ఆస్కార్ల మధ్య మనం కోల్పోయిన కళాకారులు, చలనచిత్ర నిర్మాతలను స్మరించుకోవడానికి ఒక క్షణం కేటాయించండి" అనే సందేశంతో వారి ఫోటోలను ప్రదర్శించింది. ఈ జాబితాలో భారతదేశానికి చెందిన ప్రముఖ నటుల ఫోటోలకు చోటుదక్కడం విశేషం. నివాళి జాబితాలో తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణమైన విలక్షణ నటుడు కోటా శ్రీనివాసరావు, బాలీవుడ్ 'హీ-మ్యాన్'గా పాపులారిటీ దక్కించుకున్న ధర్మేంద్ర, దేశభక్తి కథాంశాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన దర్శకుడు, నటుడు మనోజ్ కుమార్, అలాగే దక్షిణాది వెండితెరలో తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రముఖ నటి సరోజా దేవిలకు అకాడమీ నివాళి అర్పించింది. దశాబ్దాలపాటు భారతీయ సినిమాకు వీరు అందించిన సేవలను గుర్తిస్తూ ప్రపంచంలోనే అత్యున్నత సినీ వేదిక అయిన ఆస్కార్ ఈవిధంగా స్మరించుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నారు. ముఖ్యంగా కోటా శ్రీనివాసరావు తన అసాధారణ నటనతో తెలుగు మరియు దక్షిణ భారత చిత్రసీమలో చెరగని ముద్ర వేశారు. ఆయన చేసిన విలక్షణ పాత్రలు, సంభాషణలతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.

# ఆస్కార్ వేదికపై ఈషా సందడి



సినీ రంగ ప్రతిష్టాత్మక వేడుక 'ఆస్కార్ 2026' అట్టహాసంగా జరిగింది. వేడుకలో ప్రముఖపారిశ్రామికవేత్త,రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయ ఈషా అంబానీ సందడి చేశారు. వింటేజ్ వాలెంటినో గౌన్‌లో రెడ్‌కార్పెట్‌పై మెరిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన భర్త ఆనంద్ పిరమాల్‌తో కలిసి ఈషాఅంబానీ ఆస్కార్‌వేడుకకు హాజరయ్యారు. ప్రముఖ ఇటలీ డిజైనర్ వాలెంటినో ఫాల్/వింటర్ 2006-2007 కలెక్షన్ గౌను, చోకర్ స్టైల్ డైమెండ్ నెక్లెస్‌లో ఈషా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఈవెంట్‌కు ముందు ఈషాఅంబానీ అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈమ్యూజియంతో నీతా ముకేశ్ అంబానీ కల్చర్ సెంటర్ కలిసి పనిచేసే అంశాన్ని ఆమె చర్చించినట్టు సమాచారం. భారతీయ సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ప్రతిబింబించడంతోపాటు ఇండియన్ సినిమాకు మరింత గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈషా అంబానీ ఈవేడుకలో పాల్గొన్నారు. ఆస్కార్ అవార్డుల కార్యక్రమంలో ఈషా పాల్గొనడం ఇదేతొలిసారి. ఆమధ్య ఈమె మెట్ గాలాలో సందడి చేసిన సంగతి తెలిసిందే.

# రిస్క్ లేకుండా 'మాతృభూమి' టైటిల్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. అపూర్వ లాఖియా దర్శకత్వంలో భారత్-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా వార్ డ్రామా నేపథ్యంలో చిత్రం తెరకెక్కింది. బాలీవుడ్ భామ చిత్రాంగద సింగ్ హీరోయిన్. రిలీజ్ టైం దగ్గర పడుతున్న క్రమంలో ప్రాజెక్ట్ ఊహించని నిర్ణయంతో వార్తల్లో నిలిచింది.ఈమూవీ టైటిల్‌ను బ్యాటిల్ ఆఫ్‌గాల్వన్ నుంచి 'మాతృభూమి'గా మార్చారు.కొత్త టైటిల్‌తో డిజైన్ చేసిన పోస్టర్‌ను కూడా ఆన్‌లైన్‌లో విడుదలచేశారు మేకర్స్. అనూహ్యంగా టైటిల్ మార్పు వెనుక కారణమేమై ఉంటుందా? అని అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాటీ కనిపిస్తోంది.ఈమూవీ టీజర్ విడుదలైన తర్వాత ఈచిత్రంలో గాల్వన్ యుద్ధానికి సంబంధించి వాస్తవాలను వక్రీకరిస్తున్నారంటూ చైనీస్ స్టేట్ రన్‌చేస్తున్న మీడియా కొత్తవివాదానికి తెరలేపింది. అయితే దీనిని భారత ప్రభుత్వ నిషేధంగా కంటే కూడా బాహ్యంగా రాజకీయ ఎదురు దెబ్బగా భారత నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో తాజాగా సల్మాన్‌ఖాన్ అండ్ టీం తీసుకున్న టైటిల్ మార్పుతో ఇక వివాదానికి ముగింపుపడ్డట్టేనని..ఒరిజినల్ టైటిల్‌పై వచ్చిన అభ్యంతరాల ఫలితంగా మేకర్స్ ఇలాంటినిర్ణయం తీసుకుందని కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్.ఈ మూవీలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీరసైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్‌బాబు పాత్రలో కనిపించబోతున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. కాగా దీనిపై మేకర్స్‌నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. సల్మాన్‌ఖాన్, చిత్రాంగద సింగ్ కాంబోలో వస్తోన్న తొలి సినిమా ఇది.






# వాళ్లు.. మనవైపు ఉండరు!

తమిళ సినీ గేయరచయిత వైరముత్తుకి భారతదేశంలో అత్యున్నత సాహితీ పురస్కారమైన'జ్ఞానపీఠ్ అవార్డ్'ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికైన వైరముత్తుకు కమల్‌హాసన్ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. జయకాంతన్ జ్ఞానపీఠ్ అందుకున్న తర్వాత, ఇన్నేళ్లకు తమిళానికి ఈ గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చిన నాప్రియ మిత్రుడు కవి పేరరసు వైరముత్తుకి శుభాకాంక్షలు' అంటూ కమల్ పోస్ట్ చేశారు. పైగా తన పోస్ట్‌లో "ఆకాశం నాకు ఒక బోధి వృక్షం వంటిది.. అది ప్రతిరోజూ నాకు ఒక సందేశాన్ని మోసుకొస్తుంది" అనే కవితా పంక్తులను జోడించారు. అయితే, ఈ పోస్ట్‌ను చూసిన సింగర్ చిన్మయి, కమల్ హాసన్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ పోస్ట్ పెట్టింది. 'ఈ వ్యక్తి సినిమా ఇండస్ట్రీలో గొప్ప వ్యక్తిగా ఉంటూ రాజకీయాల్లోకి వచ్చారు. అంకుల్(వైరముత్తు) లైంగికంగా వేధించాడని చెప్పినా, ఈ వ్యక్తి వినిపించుకోవడం లేదు. ఇతను మనవైపు ఉండరని ఓటువేసే మహిళలు గుర్తుంచుకోవాలి' అంటూ చిన్మయి కమల్‌పై నెగిటివ్‌గా రాసుకొచ్చింది.గతంలో 'మీటూ', కాస్టింగ్ కౌచ్ ఉద్యమంలో వైరముత్తుపై చిన్మయి లైంగిక ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.